శ్రీరస్తు.

శ్రీమద్ధన్వంతరయే నమః.

అనుపానమంజరీ.

అను

వైద్యశాస్త్రము.

ఇది

కాంచీనగరస్థిత సంస్కృతప్రాకృతాద్యనేక భాషానిపుణులగు

నివృత్తి - వీరాస్వామిశాస్త్రులవారిచే

లేఖకప్రమాదజనితదోషంబులువారింపబడి

పువ్వాడ - సూర్యనారాయణరావుగారిచే

లోకహితార్థంబుగ రచియింపంబడిన

ఆంధ్రతాత్పర్యముతోడ

మైనరు

పువ్వాడ * వెంకటరావుచే

హిందురత్నాకరముద్రాక్షరశాల

యందు ఆఱవతూరి

ముద్రింపించి ప్రకటింపంబడియె.

MADRAS

౧౯౦౮ సం|| డిసంబరునెల

శుభమస్తు.

ప్రకటన.



ఇందువలన తెలియజేయడమేమనగా:—ఇదివరలో వాజీకరణకల్పద్రుమము అను వైద్యగ్రంథము (మొదటికూర్పు)ను 83 పుటలలో అచ్చువేసివిక్రయింపబడినది. ఇప్పుడు సదరుప్రతులు యావత్తున్ను ఖర్చుఅయిపోయినందున మరల దానిని చక్కగాపరిశీలించి, మొదటికూర్పునకన్న రెండున్నరభాగ మధికముగానుండునట్లు అనేక నూతనవిషయములనుచేర్చి రెండవకూర్పు ముద్రింపబడియున్నది. దీనిక్రయం రూ. ౧-౮-౦. వలయువారలు చెన్నపట్టణం, పెద్దినాయనిపేట, పెద్దినాయనివీధి, నెం. ౭ గల గృహములో హిందూరత్నాకరం ప్రెస్ ప్రొప్రయిటరైన పిడుగు వెంకటరావు పంతులవారి చేరటికి గొలుసు అక్షరములు లేక చక్కగా విలాసము వ్రాసి తెప్పించుకొనవలయును.

ఇట్లు

మైనరు, పువ్వాడ - వేంకటరావు.


ప్రకృతమువర్తమానతరంగిణీముద్రాక్షరశాలాధీయందు విక్రయమునకు సిద్ధముగనుండు ఆంధ్రతాత్పర్యసహిత వైద్య గ్రంథములు.



అనుపానతరఙ్గిణి ...	౦	౧౨	౦
అనుపానమంజరి	౦	౮	౦
అశ్వవైద్యశాస్త్రము ...	౨	౮	౦
అష్టాంగహృదయమను వాహటసూత్రస్థానము	౬	౦	౦
డిటో. చికిత్సకల్పసిద్ధి, ఉత్తరతంత్రములు ...	౧౦	౦	౦
బసవరాజీయము	౭	౦	౦
శార్ఙ్గధరసంహిత	౩	౦	౦
సుశ్రుతశారీరము	౨	౮	౦
సర్వౌషధిగుణకల్పకము	౨	౮	౦
చికిత్సాసారము	౨	౮	౦
ధన్వంతరినిఘంటువు	౨	౮	౦
సద్వైద్యజీవనము	౦	౮	౦
నాడీజ్ఞానము	౦	౨	౦

మఱియు పెక్కు సంస్కృతాంధ్రగ్రంథములు కలవు.

గ్రంథవిస్తర భీతిచే వివరింపబడవయ్యె. ఈ ముద్రాక్షరశాల పుస్తకముల జాబితా చూచిన గ్రంథముల నామంబులు వాటికి నియమించిన వెలలు తెలియనగు.



శ్రీ ర స్తు.

అనుపానమంజరీ.

విషయసూచికం.

విషయసూచిక ముగిసెను.

తా॥ (౨౦౦౦) పలము లొక భారమనియు, (౧౦౦) పలము లొక తులయని
యు, జెప్పంబడు - కావున నీగ్రంథంబున జెప్పంబడిన ప్రమాణంబులన్నిటిని నిదే ప్ర
కారముగ దెలియంగందగు.

శ్లో॥ మాషటంకాక్షబిల్వాని కుడవః ప్రస్థమాఢకమ్। రాశిర్గోణీ
ఖారికేతి యథోత్తరచతుర్గుణాః॥

తా॥ (౪) మాషము లొక టంకమనియు (౪) టంకములొక అక్షమనియు
(౪) అక్షములొక బిల్వమనియు, (౪) బిల్వములొక కుడవమనియు (౪) కుడవములొ
క ప్రస్థమనియు (౪) ప్రస్థములొక ఆఢకమనియు, (౪) ఆఢకములొక రాశియనియు,
(౪) రాసులొక గోణియనియు, (౪) గోణులొక ఖారియనియు, దెలియంగవలయు
ఇక పచ్చివిగనుండెడి ద్రవ్యముల పరిమాణంబుల వచించెద.

శ్లో॥ గుంజాదిమానమారభ్య యావత్స్యాత్కుడవస్థితిః। ద్రవా
ర్ద్రశుష్కద్రవ్యాణాం తావన్మానం సమం మతమ్। ప్రస్థాదిమానమారభ్య
ద్విగుణం తు ద్రవార్ద్రయోః। మానం తథా తులాయాస్తు ద్విగుణం న క్వ
చిత్స్మృతమ్॥

తా॥ పైచెప్పిన పరిమాణంబులలో గుంజాప్రమాణము మొదలుకొని కుడవప్ర
మాణమువఱకు రసార్ద్రశుష్కద్రవ్యంబులను సమాంశంబులును, ప్రస్థాపరిమాణంబు
లకు రసార్ద్రద్రవ్యంబులను శుష్కద్రవ్యంబులకన్న ద్విగుణంబుగను, స్వీకరింపవలయు
అయినను తులమను ప్రమాణము నీగ్రంథంబున ద్విగుణంబుగ జెప్పంబడదయ్యె.

పాలు మొదలగువాటిని కొలిచెడి పాత్రలక్షణము.

శ్లో॥ మృద్వేణులోహాదేర్భాండం యచ్చతురంగులమ్। విస్తీ
ర్ణం చ తథోచ్చం చ తన్మానం కుడవం వదేత్॥

తా॥ మన్ను, వెదురు, లోహము, ఇవి మొదలగువాటిచే నిర్మింపబడి (౪)
అంగుళముల వెడల్పు (౪) అంగుళముల పొడవుగల పాత్ర కుడవమని జెప్పంబడు.

శ్లో॥ స్థితిర్నాస్త్యేవ మాత్రాయాః కాలమగ్నిం వయోబలమ్।
ప్రకృతిం దోషదేశౌ చ దృష్ట్వా మాత్రాం ప్రయోజయేత్॥

తా॥ ఈగ్రంథంబున మాత్రలకు ప్రమాణము జెప్పంబడకయుండెడి యుల్లస
లంబులయందును కాలము, అగ్ని, వయస్సు, బలము, స్వభావము, దోషము, దేశము
లీమొదలగువాటిని, రోగబలాబలంబును జక్కగ దెలిసికొని మాత్రలను కాలోచితముగ
గావించి ప్రయోగింపందగు.

శ్లో ॥ యతోమందాగ్నయోహ్రస్వాహీనసత్వానరాఃకలౌ। అతస్తుమాత్రతస్యోగ్యాఃప్రోచ్యతేసుజ్ఞసమ్మతా ॥

తా ॥ ఇక్కలియుగమునందలి జనులు మందాగ్నిగలవారుగను, పొట్టివారుగను మిగుల బలహీనులుగను, నుండుటచే వారికిమాత్రలు గావించుటకుదగిన ప్రమాణంబును కళింగ పరిభాషాతోనికచే నిచటవచించెద.

శ్లో ॥ యవోద్వాదశభిర్గౌరసర్షపైఃప్రోచ్యతేబుధైః । యవద్వయేనగుంజాస్యాత్త్రిగుంజోవల్లఉచ్యతే। మాషోగుంజాభిరష్టాభిస్సప్తభిర్వాభవేత్క్వచిత్। స్యాచ్చతుర్మాషకైశ్శాణస్సనిష్కష్టంకఏవచ॥గద్యాణోమాషకైష్షడ్భిఃకర్షస్స్యాద్దశమాషకః। చతుఃకర్షైః పలంప్రోక్తందశశాణమితంబుధైః ॥ చతుఃపలైశ్చకుడవంప్రస్థాద్యాఃపూర్వవన్మతాః ॥

తా ॥ తెల్ల ఆవాలయెత్తొక యవ ప్రమాణమనియు, (౨) యవ లొక గురిగింజయనియు, (౩) గురిగింజలయెత్తొకవల్లమనియు, (౮) లేక (౭) గురిగింజలయెత్తొకమాషమనియు, (౪) మాషములయెత్తొక శాణమనియు, నిష్కమనియు, టంకమనియు (౬) మాషములయెత్తొక గద్యాణమనియు (౧౦) మాషములయెత్తొక కర్షమనియు, (౪) కర్షములయెత్తొక * పలమనియు (౪) పలములయెత్తొకకుడవమనియు, బఱుంగు మఱియు ప్రస్థాదిప్రమాణంబుల పూర్వోక్తప్రకారంబుగనే ఎఱుంగవలయు.

శ్లో ॥ కాలింగంమాగధంచైవద్వివిధంమానముచ్యతే। కాలింగాన్మాగధంశ్రేష్ఠం మానంమానవిదోవిదుః ॥

తా ॥ కాలింగము, మాగధములన రెండువిధమానంబులుగలవు . అందుకాళింగంబునకన్న మాగధపరిభాష మిగుల శ్రేష్ఠంబుగనున్నదని వైద్యవరులు వచించెదరు.

---

* పలమన పదిశాణములయెత్తు.

ఇతి మానపరిభాషాప్రకరణంనామ సప్తమస్సముద్దేశః.

అ ను పా న మం జ రీ.

ము గి సె ను.



శ్రీ ర స్తు.

శ్రీగణేశాయనమః.



అనుపానమంజరీ.

శ్లో॥ యస్యజ్ఞానమయీమూర్తిస్సచ్చిదానందకారిణీ । తత్పాదపంకజంవందేగ్రంథసంపూర్ణహేతవే ॥

శ్లో॥ ధాతోస్తథోపధాతోశ్చవిషంస్థావరజంగమమ్ । తద్వికారస్యశాంత్యర్థంవక్షేఽనూపానమంజరీమ్ ॥ పక్వాపక్వస్యధాతోశ్చతథా సర్వవిషస్యచ ॥ సర్వేషాందోషనాశార్థంకథితంశాస్త్రదర్శిభిః॥

తాత్పర్యము॥ స్వర్ణాది సప్తధాతువులు, సప్తోపధాతువులు, స్థావరరూపమగు వృక్ష లతాది విషములు, జంగమరూపమగు సర్పాది విషములు, వీనిచే మానవులకు జనించెడి వికారములను శమింప జేయుటకై అనుపానమంజరి అను గ్రంథమును రచియించెద. మఱియు యథావిధిగ జేయంబడిన సువర్ణాది సప్తధాతు భస్మంబులు, ఉపధాతువులు, వీనిచే గలుగు గుణవిశేషంబులను, యథావిధిగ జేయంబడని సువర్ణాది సప్తధాతు భస్మంబులు, ఉపధాతువులు, వినిచే గలుగు దోషంబులకును, స్థావరజంగమ విషవికారంబులకును, శాంతులను ఆయుర్వేదాను గుణ్యముగ వచించెద.


సువర్ణభస్మవికారశాంతి.

శ్లో ॥ హరితకీంసితాయుక్తాంయఃఖాదతిదినత్రయమ్ । తస్యసౌవర్ణశాంతిస్స్యాద్యథాభానూదయేతమః ॥

తా ॥ దోషయుక్తమగు సువర్ణభస్మ సేవనచేవికారము జెందిన మనిషి కరక్కాయలు - ఖండశర్కర - వీటిని సమముగ చూర్ణము జేసి మూడుదినములు సేవించిన "సూర్యు డుదయించుటచే చీకటి బలుగిడు మాదిరి" సువర్ణభస్మ వికారము నశించు.

రౌప్యభస్మవికారశాంతి.

శ్లో ॥ మధుచేచ్ఛర్కరాయుక్తంయఃఖాదతిదినత్రయమ్ । పక్వాపక్వస్యరౌప్యస్యశాంతిర్భవతినిశ్చితమ్॥



తా ॥ దోషముగల రౌప్యభస్మ సేవనచే నరుడు వికారంబును జెందిక్లేశించుచుండెనేని చీనాశర్కరను చూర్ణముజేసి అందు తేనెకలిపి మూడుదినములు సేవింపవలయు - దానిచే రౌప్యభస్మవికారము నిశ్చయముగ తొలంగును.

తామ్రభస్మవికారశాంతి.

శ్లో ॥ వనవ్రీహీంసితాయుక్తంజలేపిష్ట్వాదినత్రయమ్ । యఃపిబేత్ప్రాతరుత్థాయతామ్రజస్తస్యనశ్యతి ॥

తా ॥ అడవి ధాన్యముల బియ్యము - కలకండ - వీనిని సమముగా నుదకముతోనూరి మూడుదినంబులు ప్రాతఃకాలంబులయందు సేవించిన దోషయుక్తమగు తామ్రభస్మసేవనచే జనించిన వికారము నివృత్తియగు.

నాగభస్మవికారశాంతి.

శ్లో ॥ హేమాంహరీతకీయుక్తాంసితాంభక్ష్యేదినత్రయమ్ । సద్యోనాగవికారస్యశాంతిర్భవతినిశ్చితమ్ ॥

తా ॥ వస - కరక్కాయలు - కలకండ - వీనిని సమముగా చూర్ణముజేసి మూడుదినములు సేవించిన దోషయుక్తమగు సీసభస్మ సేవనచే జనించిన వికారము తోడనే నిశ్చయముగ నివృత్తియగు.

వంగభస్మవికారశాంతి.

శ్లో ॥ మేషశృంగీంసితాయుక్తాంయఃఖాదతిదినత్రయమ్ । తస్యవంగనివృత్తిస్స్యాత్తమశ్చంద్రోదయేయథా ॥

తా ॥ వద్దివేరుపట్ట - కలకండ - వీనిని సమముగ చూర్ణముజేసి మూడుదినంబులు సేవించిన "చంద్రోదయమును గాంచిన మాత్రంబుననే అంధకారము బయిగిడుభంగి" దోషయుక్తమగు వంగభస్మ సేవనచే జనించిన వికారము నశించు.

అయోవికారశాంతి.

శ్లో ॥ సేవితంమధుఖండాభ్యాంత్రుటీచూర్ణందినత్రయమ్ । అయోవికారశాంతిస్స్యాత్తిమిరంసాధుసంగమే ॥

తా ॥ కలకండ - ఏలకులు - వీనిని సమముగ చూర్ణముచేసి యందు తేనెకలిపి

మూడుదినములు సేవించిన "సాధుజన సంగమముచే అజ్ఞానము తొలంగు చందంబున" దోషయుక్తమగు అయోభస్మసేవనచే జనించిన వికారము నశించు.

త్రిధాతుభస్మవికారశాంతి.

శ్లో॥ యఃక్రమాత్ప్రాతరుత్థాయ సేవయేత్త్రిఫలాకణమ్ । తస్య త్రిధాతుజా శాంతిర్యథా పాపం శివార్చనే ॥

తా॥ త్రివంగ భస్మమును సేవించి అందుగల దోషంబుచే నరుడు కృశింపుచుండెనేని ప్రాతఃకాలంబున * త్రిఫలచూర్ణంబును సేవింపవలయును. ఇట్లొనర్చిన దోషయుక్తమగు త్రివంగభస్మసేవనవలన జనించిన వికారము "శివార్చనచే పాతకములు తొలంగు చందంబున" నివృత్తియగు.

లోహభస్మవికారశాంతి.

శ్లో॥ సైంధవం త్రివృతాయుక్తం సేవయేత్తప్తవారిణా । అయోవికారశాంతిస్స్యాత్పాపం కేశవదర్శనాత్ ॥

తా॥ సైంధవలవణము - తెల్లతెగడ. వీటిని సమముగ చూర్ణము జేసి యుష్ణోదకము కలిపి సేవించిన "విష్ణుదర్శనముచే పాతకంబులు నశించుభంగి" దోషయుక్తమగు లోహభస్మసేవనచే జనించిన వికారము నశించు.

మండూరవికారశాంతి.

శ్లో॥ క్షౌద్రైర్హరీతకీం యుక్తాం యః ఖాదతి దినత్రయమ్ । తస్య మండూరశాంతిస్స్యాత్స్నానాద్దేహమలం యథా ॥

తా॥ కరక్కాయల చూర్ణమునకు సమముగ తేనె కలిపి మూడుదినంబులు సేవించిన "స్నానం బొనర్చుటచే దేహము నిర్మలంబగు మాడ్కి" దోషయుక్తంబగు లోహకిట్టి సేవనచే జనించిన వికారము నివృత్తియగు.

లోహవికారశాంతి.

శ్లో॥ దూర్వారసం సమాదాయ మధునా సహ సంపిబేత్ । అయో
కారశాంతిస్స్యాత్కష్టవద్దేవిదర్శనే ॥

* త్రిఫలములన కరక్కాయలు, తానికాయలు, నెల్లివరుగు.

తా ॥ గజకేసరము - తేనె - వీటిని సమముగ జేర్చి సేవించిన " జగదంబను దర్శించుటచేకష్టములు నివృత్తించెడు భంగి " దోషయుక్తముగు లోహ భస్మసేవనచే జనించిన వికారము నివృత్తియగు.

శ్లో ॥ శ్వేతమార్జారసంధీనాం సితోపలయుతం పిబేత్ । తేన తాం స్వర్ణకాంశోహవిషా శ్శాంతిమవాప్నుయోః ॥

తా ॥ తెల్లగజకేసరమునకు సమముగ కలకండ చూర్ణము కలిపి సేవించిన దోషయుక్తమగు యినుపభస్మ సేవనచే జనించిన వికారము హరించు.

హరితాళవికారశాంతి.

శ్లో ॥ దాడిమస్య ఫలం సక్వం జలం తస్య పిబేన్నరః । పింగవికార శాంతిస్స్యాత్పాతకంగురువందనే ॥

తా ॥ చక్కగ ఫలించిన దాడిమవిత్తుల రసమును పానం బొనర్చిన దోషయుక్తమగు హరితాళకసేవనచే జనించిన వికారము " గురువందనముచే పాతకంబులు భస్మంబులగు చందంబున " నశించు.

ఘోషవికారశాంతి.

శ్లో ॥ చింఛాఫలానిపక్వాని జలేపిష్ట్వాపిబేన్నరః । ఘోషవికార శాంతిస్స్యాద్దారిద్ర్యంనిధిదర్శనే ॥

తా ॥ చక్కగఫలించిన చింతపండును ఉదకంబున వైచి చక్కగ పిసికి పానం బొనర్చిన " నిధినిదర్శించుటచే దారిద్ర్యము తొలంగుచాడ్పున " దోషయుక్తమగు కంచుభస్మ సేవనచే జనించిన వికారము నివృత్తియగు.

ఇత్యనుపానమంజర్యాం ధాతువికారశాంతిప్రకరణ
న్నామ ప్రథమస్సముద్దేశః.

పాదరసవికారశాంతి.

శ్లో ॥ వికారో యది జాయేత పారదాన్మలసంయుతాత్ । గంధకం సేవయేద్ధీమాన్ఛోధితంవిధిపూర్వకమ్ ॥

తా ॥ పాదరసమునకు సప్తకంచుకాది దోషంబులుగలవు - అట్టిదోషంబులు గల పాదరస సేవనచే వికారము జనించెనేని శాస్త్రోక్తముగ శుద్ధిజేసినగంధకమును

సేవింపవలయును - ఇటు లొనర్చిన దోషయుక్తమగు పాదరస సేవనచే జనించిన వికారము నివృత్తియగు.

శ్లో ॥ గంధకం మాషయోర్ద్వంచ నాగవల్లీదళైస్సహ । యః ఖాదే త్ప్రాతరగ్రస్తస్తద్దోషస్తస్య శామ్యతి ॥

తా ॥ రెండుమాషనుల ప్రమాణము శుద్ధిచేసిన గంధకమును తమలపాకులలో నునిచి ప్రతిదినము సేవింపుచుండిన దోషయుక్తమగుపాదరస సేవనచేజనించిన వికారము నశించు.

శ్లో ॥ ద్రాక్షా కూశ్మాండఖండాని తులసీ శతపుష్పికా। లవగం నాగకేసంచ గంధకేన సమాంశకమ్। కర్షమాత్రం పయోయుక్తం సర్వమేతత్పృథక్పృథక్ । సూర్యయోగాంతరాసాధ్యాత్పూతదోషవికారనుత్ ॥

తా ॥ ద్రాక్షపండు - బూడిదగుమ్మడుబద్దలు - తులసి - సోపు - లవంగములు - నాగకేసరములు - వీటినిసమముగాచూర్ణముజేసి దానికిసమముగశుద్ధిజేసినగంధకమును గ్రహించిపాలలో రెండుతులములచొప్పన ప్రతిదానినివైచి ప్రాతఃకాలంబున సేవింపుచుండిన దోషయుక్తమగు పాదరస సేవనచే జనించిన వికారమునివృత్తియగు.

శ్లో ॥ నాగవల్లీరసం ప్రస్థం భృంగరాజరసం శుభమ్ । తులసీరస ప్రస్థంచ ఛాగదుగ్ధం సమాంశకమ్ ॥ మర్దితం సర్వగాత్రేషు యామయుగ్మం దినత్రయమ్ । స్నానం శీతళనీరేణ సూతదోషప్రశాంతయే ॥

తా ॥ తమలపాకురసము - గుంటగలగరాకురసము - తులసియాకురసము - మేకపాలు - వీనిని దినుసుకొక్కొక్క ప్రస్థము చొప్పున నేకముజేసిసర్వాంగములకు రెండు ఝాములవరకు మర్దన జేయించికొని శీతోదకములో స్నానము జేయవలయు - ఇటుల మూడుదినంబులుజేసిన దోషయుక్తమగు పాదరస సేవనచే జనించిన వికారము నివృత్తియగు.

హరితాళకవికారశాంతి.

శ్లో ॥ జీరకం శర్కరాయుక్తం సేవయేద్దినసప్తకమ్ । తాళవికారశాంతిస్స్యాద్దారిద్ర్యముద్యమేయథా ॥

తా ॥ జీలకఱ్ఱ - శర్కర - వీనిని సమముగ నేకముజేసి ఏడుదినంబులు సేవించిన "ఉద్యోగమువలన దారిద్ర్యము తొలగునాడ్పున" దోషయుక్తమగు హరితాళక సేవనచే కృశించునటులంజేసెడి వికారము తొలంగు.

శ్లో ॥ కూశ్మాండస్వరసంపేయంమూలశాంత్యైసచ । రాజహంసీరసంతాపత్త్రాలవికృతిశాంతికృత్ ॥

తా ॥ బూడిదగుమ్మడు - దురదగొండివేళ్లు - రాజహంస- వీనిరసమునుసమముగ నేకముజేసి సేవించిన దోషయుక్తమగు హరితాళక సేవనచే జనించిన వికారము నివృత్తియగు.

శ్లో ॥ సువర్ణపుష్పభూనింబక్వాథంసేవేద్దినత్రయమ్ । తాలవికారశాంతిస్స్యాత్తత్కామశాంతిస్స్యాత్స్త్రియా ॥

తా ॥ నల్లఉమ్మెత్తపూలు లేక, బ్రాకుడువేళ్లు - నేలవేము - వీనినిసమముగ దంచికషాయము పెట్టి పానముజేసిన రూపవతియగు స్త్రీసంభోగముచే కామముశాంతి జెందుటయేకాక దోషయుక్తమగుహరితాళక. సేవనచేజనించినవికారమునివృత్తియగు.

శ్లో ॥ యథారసవిషంహన్యాద్గోదుగ్ధేశుద్ధగంధకమ్ । ససితాసర్పాక్షీరసస్తథా తాళవిషంపునః ॥

తా ॥ ఆవుపాలతో శుద్ధిజేసినగంధకమునుసేవించుటచే పాదరసదోషంబును, శర్కర - సర్పాక్షీరసము - వీటిని సమముగ కలిపి సేవించిన హరితాళకజనితదోషంబును, నివృత్తియగు.

మణిసిలవికారశాంతి.

శ్లో ॥ క్షీరకంమాక్షికైర్యుక్తంసేవయేద్యోదినత్రయమ్ । తస్యవికారంకునటీసకరోతికదాచన ॥

తా ॥ ఆవుపాలు - తేనె - వీనిని నేకముగజేసిమూడుదినంబులు సేవించిన దోషయుక్తమగు మణిశిలసేవనచేవికారంబెప్పుడును జనింపకయుండు.

గంధకవికారశాంతి.

శ్లో ॥ గవాంపయోఘృతైర్యుక్తంబలివికృతిశాంతికృత్ । తథైవ దేవకుసుమంవచాయుక్తంచశాంతికృత్ ॥

తా ॥ ఆవుపాలు - నెయ్యి - వీటినినేకముజేసి సేవించిన గంధక సేవనచే జనించిన వికారముహరించు- మఱియు లవంగములు - వస. వీటిని చూర్ణముచేసిసేవించిన దోషయుక్తమగు గంధకముచే జనించిన వికారము నివృత్తియగు.

అభ్రికవికారశాంతి.

శ్లో ॥ ధాత్రీఫలంజలేఃపిష్ట్వాసేవయేద్యోదినత్రయమ్ । తస్యవికారశాంతిస్స్యాద్భ్రకస్యనసంశయః ॥

తా ॥ ఉసిరికె కాయలపదునుగ్నో కేసి, ఉసిరికాయలలోనేని ఉపకమునై ఒడం చియుండు రసముతీసి మాదంయెనటులు సేవించిన సోమయుక్తమగు అభ్రక సేవనచే జనించిన వికారము నిస్సంశయముగ నివృత్తియగును.

మాక్షికవికారశాంతి.

శ్లో ॥ కులత్థస్యకషాయేణమాక్షిదోషప్రశాంతికృత్ । తథైవ దాడిమత్వాచా దేహస్యసుఖకాంక్షిణాః ॥

తా ॥ ఉలవకట్టునైననూ, లేక దాడిమకాయలరసంబునైనను, త్రాగినమాక్షిక సేవనచేజనించిన వికారము నశించుటయేగాక తేనెచే గలిగినవికారంబునగానశించు.

ఇంగిలీకము, శిలాజత్తు, వీటివికారశాంతి.

శ్లో ॥ మరిచంఘృతసంయుక్తం సేవయేద్దినసప్తకమ్ । తస్యశిలా జితశ్శాంతి స్తద్వద్రక్తస్యశాంతికృత్ ॥

తా ॥ మిరియాలు - నెయ్యి - వీటినిసమముగ నేకముజేసి ఏడుదినంబులు సేవించిన ఇంగిలీకము, శిలాజిత్తు, వీటివికారము నివృత్తియగు.

భల్లాతకవికారశాంతి.

శ్లో ॥ సితయాసహయామాచ్చ మేఘనాదరసస్యచ । తస్మాద్భల్లంవిషంహంతియథాలింగప్రసేవనాత్ ॥

తా ॥ చిర్రికూర రసములో కలకండ కలిపిత్రాగిన " లింగార్చనచే పాతకం బులుతొలంగుమాదిరి " జీడిగింజలచేజనించిన వికారమునొకఝామములోనివృత్తియగు.

ఖదిరవికారశాంతి.

శ్లో ॥ ఖదిరోద్భవంగోపయసాసితాయుక్తంతథైవచ । యస్సేవ యేద్యామమేకంభల్లవికృతిశాంతికృత్ ॥

తా॥ ఆవుపాలలో కలకండకలిపిత్రాగిన చంద్ర,జీడిగింజలువీనిసేవన చేజనించిన కారము నొకఝాములో నివృత్తియగుటయేగాక జీడిగింజలచే జనించిన వికారముస గా నివృత్తియగు.

కర్పూరవికారశాంతి.

శ్లో ॥ ధాన్యాకంసితయాయుక్తంమారిమర్దితపానతః । కర్పూర కృవిప్రవృత్తిస్సా నస్సాహంషిశకృతుస్తథా ॥

తా॥ ధనియాలనుఉదకములో నూరియంపుఖండశర్కరకలిపి సేవించునను లేక బత్తి పేడరసము త్రాగిననుదోషయుక్తమగుకర్పూరసేవనచే జనించునవికారము నివృత్తియగు.

కస్తూరి వికారశాంతి.

శ్లో॥ జంబీరరసమాహాయః పేద్య్రదినంనరః। తస్యాః కస్తూరిక శాంతి స్స్యాత్తద్వల్లాజేనవారిణా ॥

తా॥ నిమ్మపండ్లరసమును మూడుదినంబులు పానముజేసినను, లేక వరిపేలాలను ఉదకంబునపైచిక్కగ పిసికి త్రాగినను, దోషయుక్తమగుమైలుతుత్థము, పాలతుత్థము కఘరి వీనిసేవనచే జనించిన వికారము తొలంగు.

మృగాంక వికారశాంతి.

శ్లో॥ గవాంఘృతంసితాయుక్తంమృగాంకస్యచశాంతికృత్ । తథైవచామ్లకరసస్సర్వోవికృతిశాంతికృత్ ॥

తా॥ శర్కరలో ఆవునెయ్యికలిపి సేవించునను, లేక ఉసిరికాయలరసమును త్రాగినను, కస్తూరిసేవనచే జనించిన వికారము శీఘ్రముగ నివృత్తియగు.

నవాసాగర వికారశాంతి.

శ్లో॥ గర్దభస్యవిషంభక్ష్యే త్తథైవనవసాగరమ్ । మృత్తికాగైరికాసీమకాంచ త్రుట్యంచశాంతికృత్ ॥

తా॥ గాడిదె పెంటికల రసమును త్రాగిన అశుద్ధమగు నవాసాగరసేవనచే జనించిన వికారము నివృత్తిజెందుటయేగాక మృత్తిక, కావిరాయి, అన్నభేది, మొదలగువాని సేవనచే జనించిన వికారములుసగా నివృత్తియగు.

మౌక్తికాది వికారశాంతి.

శ్లో॥ ఘృతంమధుసితాయుక్తంగోదుగ్ధేనసమంపిబేత్ ।తస్యామౌక్తిప్రవాళస్యహీరకస్యవిషంహరేత్ ॥

తా॥ నెయ్యి - తేనె - కలకండ - ఆవుపాలు - వీటిని - సమముగా నేకముజేసిపానముజేసిన దోషయుక్తమగు ముత్తియములు, పగడములు, వజ్రములు, మొదలగువాని సేవనచే జనించిన వికారము హరించు.

ఇత్యనుపానమంజర్యా ముపధాతు వికారశాంతి ప్రకరణం నామ ద్వితీయస్సముద్దేశః.

నాగఫేనవిషవికారశాంతి.

శ్లో॥ బృహత్యున్ద్రావారసందుగ్ధంపలమాత్రంనిషేవణాత్। నాగఫేనవిషంయాతిసజీవతిచిరంత్వహాక్ ॥

తా॥ వాకుడురసమును ఆవుపాలలో కలిపి యందొక పలము నేని, నాలుగు తులములనేని, సేవించిన నల్లమందు భక్షణచే జనించిన వికారము నివృత్తియై చిరకాలమువరకు జీవించియుండు.

శ్లో॥ ఉగ్రాసింధు స్తథాకృష్ణావ్యాధో మదనకఃఫలమ్।తప్తనీరేణ తద్దేయమహిఫేనవిషంహరేత్ ॥

తా॥వస-సైంధవలవణము-పిప్పళ్లు-మంగకాయలు-వీటిని సమభాగములుగ ఉష్ణోదకములో నూరి పానము జేసిన నల్లమందు భక్షణచే జనించినవికారమునివృత్తియగు.

శ్లో॥ టంకణం నీలతుత్థంచఘృతయుక్తంచపాపయేత్। తేనానాం తీర్భవేత్సద్యోనాగఫేనవిషంత్యజేత్ ॥

తా॥ వెలిగారము-మైలుతుత్తము - వీటిని సమముగ చూర్ణముచేసియందు నెయ్యికలిపి సేవించిన వమనంబై నల్లమందు దోషము శీఘ్రముగ నశించు.

ఉమ్మెత్తవిత్తులవికారశాంతి.

శ్లో॥ వృంతాకఫలబీజస్యరసోద్విపలమాత్రయా। భక్షణాద్భక్ష్యధుత్తూరవిషంనశ్యతినిశ్చితమ్ ॥

తా॥ వాకుడువిత్తులనేని,ఉమ్మెత్తవిత్తులనేని, ఉదకముచేవంచిరసముతీసియందు నాలుగుపలములు సేవించిన ఉమ్మెత్తవిత్తుల భక్షణచే జనించిన వికారము నిస్సంశయముగ హరించు.

శ్లో॥ కార్పాసపుష్పంసితయాజలేనోక్త్వాల్పపానతః। ధత్తూరస్యవిషంయాతితథాలవణసేవనాత్ ॥

తా॥ పగిడి ప్రత్తిపూలు- కలకండ- వీటినియుదకములోనూరి పానముసేసినను లేక, లవణమును ఉదకములో కలిపి త్రాగినను, ఉమ్మెత్తవిత్తులభక్షణచే జనించినవికారము నివృత్తియగు.

శ్లో॥ గోదుగ్ధంప్రస్థమేకంతు శర్కరాయాఃపలద్వయమ్। తస్యపానాద్విషంయాతిధత్తూరస్యచనిశ్చితమ్ ॥

తా ॥ నాలుగు సేర్ల ఆవుపాలలో నాలుగుతులములచీనాశర్కర కలిపి త్రాగిన ఉమ్మెత్తపిత్తుల భక్షణచే జనించిన వికారము నిశ్చయముగ నివృత్తియగు.

వత్సనాభి వికారశాంతి.

శ్లో ॥ పటూశనస్యవృక్షస్యరసఃపలప్రమాణతః। శర్కరాయుక్తపానేనవత్సనాగవిషంహరేత్ ॥

తా ॥ ఒకపలము పటూశనవృక్ష రసములో శర్కరకలిపి త్రాగినవసనాభి భక్షణచే జనించిన వికారము నివృత్తియగు.

భల్లాతకవికారశాంతి.

శ్లో ॥ సర్షపోమేఘనాదశ్చనవనీతసమన్వితః। భల్లాతకభవేశోథేహ్యాంతిలేపేనదేహినః ॥

తా ॥ ఆవాలు - చిత్తికూర - వెన్న - వీటిని సమభాగములుగ ఖల్వంబునపైచిజక్కగ మర్దించి శరీరమునకు లేపనము జేసికొనిన జీడిగింజలచే జనించినవాపు నివృత్తియగు.

శ్లో ॥ దారుసర్షపముస్తానినవనీతేనలేపయేత్। భల్లాతకవికారోయంసద్యోగచ్ఛతిసత్వరమ్ ॥

తా ॥ దేవదారు - ఆవాలు - తుంగముస్తెలు - వీటిని సమముగ చూర్ణముజేసిఅందు వెన్నకలిపి శరీరమునకు లేపనముజేసికొనిన జీడిగింజలచే జనించినవాపు తోడనే నివృత్తియగు.

శ్లో ॥ నవనీతతిలౌదుగ్ధంప్రునఃఖండయుతంతథా। ఏతద్ద్వయప్రలేపేనహంతిభల్లాతకవ్యథామ్ ॥

తా ॥ వెన్న - నువ్వులు - వీనినైనను, లేక, ఆవుపాలు - ఖండశర్కర - వీనినైనను, ఏకముజేసి జక్కగనూరి శరీరమునకు లేపనము జేసికొనిన జీడిగింజలచేజనించినబాధ నివృత్తియగు.

తుమ్మెదలకాటుచేజనించువికారమునకు శాంతి

శ్లో ॥ గోదధిశుంఠీసంయుక్తంపానంభృంగివికారనుత్। శిఖస్యదంశజంతద్వజ్జలేపిష్ట్వాపిబేన్నరః ॥

తా॥ శొంఠిని ఆవుపెరుగుతోనూరి యందు ఆవు పెరుగు కలిపి త్రాగినను, లేక, సోపు - పసపు- వీనిని నుదకముచేనూరి త్రాగినను తుమ్మెదల కాటుచే జనించిన వికారము నశించు.

గురిగింజలవికారశాంతి.

శ్లో॥ మేఘనాదరసో గ్రాహ్యశ్శర్కరాయుక్తపానతః । ఉచ్చటాయావికారస్యశాంతిస్స్యాద్దుగ్ధసేవనాత్ ॥

తా॥ చిత్తికూరరసములలో శర్కరకలిపి త్రాగినను, లేక ఆవుపాలు త్రాగినను, గురిగింజలవికారము శమించును.

శ్లో॥ మధుఖర్జూరమృద్వీకావృక్షామ్లామ్లాచదాడిమా । పరూషైరామలకైశ్చైవయుక్తాస్సద్యోవికారనుత్ ॥

తా॥ తేనె - ఖర్జూరము - ద్రాక్షపండు - పుల్లప్రబ్బలి - చింతపండు- దాడిమపండు - పేరీతపండ్లు - ఉసిరికె కాయలరసము - వీటినిసమముగ నేకముగాపించి పానముజేసిన గురిగింజభక్షణచే జనించిన వికారము శమించు.

పోకలుమొదలగువానివికారశాంతి.

శ్లో॥ పూగీఫలంజడేశీతవస్త్రవాతోహితంభవేత్ । శర్కరాభక్షణేదేయామధువాశర్కరాన్వితమ్ ॥

తా॥ వక్కలభక్షించుటచే సొక్కుగలిగినేని యదిశమించుటకై శీతోదకములో తడిపిన వస్త్రముయొక్క గాలిని సేవించవలయు - మరియు శర్కరనేనిలేక తేనెలో కలిపిన శర్కరనేని, సేవించవలయు.

కోద్రవధాన్యవికారశాంతి:

శ్లో॥ కోద్రవాన్నాంభవేన్మూర్ఛాదేయంక్షీరంసుశీతలమ్ । సగుడఃకూష్మాండకరసోహంతిమద్యసకోద్రవమ్ ॥

తా॥ ఆరికె అన్నమునుభుజించినందుచే మూర్ఛగలిగినేని యదిహరించుటకై అపుడు కాచిన ఆవుపాలనేని బెల్లములో బూడిదెగుమ్మడు కాయరసమును గలిపియేని పానముజేయవలయు - అందుచే కోద్రవధాన్యవికారము శమించు.

తా॥ త్రిఫలములు - శ్రీగంధము - కోష్టు - అల్లము- వీటినిచూర్ణముచేసి నేతిలోకలిపి పానలేపనములుజేసిన కందురీగ-తేనెటీగ మొదలగువాని కాటుచేజనించిన వికారము హరించు.

సర్పాదివిషశాంతి.

శ్లో॥ గోజిహ్వాఫణినీశక్రవారుణీనాత్రిపర్ణికా । ఏకైకా పానమాత్రేణ సర్పాదిగరళంహరేత్ ॥

తా॥ ఎద్దునాలుకచెట్టు - తరిగొట్టు - ఆగసి - వెర్కుడుతీగె - వీనిలోదేని రసముసేని పానముజేసిన సర్పములు మొదలగువాని విషము హరించు.

శ్లో॥ సగోమూత్రావచాఘృష్టాకరబాహుప్రలేపనాత్ । ఘుటసర్పస్త్రకాగ్రాహ్యోనదంశతికదాచనః ॥

తా॥ ఇంగువ - వస - వీటిని ఉదకములో జక్కగనూరి హస్తబాహువులకు చక్కగలేపనముజేసికొనిన ఘుటసర్పకాటుచే జనించిన విషదోషము హరించుటయే గాక మరలయెప్పుడును సర్పదష్టము గలుగకనుండు.

శ్లో॥ యథాఖలస్యనైవమ్యాత్పీడితోయాతిసజ్జనః । తథావచాయాధూపేనగృహంముక్త్వావ్రజేద్గృహీ ॥

తా॥ గృహమున సర్పమును గాంచుటచే భయమునుజెందెడి సజ్జనులు ఒకసేరు వసను ధూపమువేసిన వాస్తుసర్పము మొదలగునవి శీఘ్రముగ పలాయనంబగు.

శ్లో॥ తుత్థంచోగ్రానామఫలంగోదుగ్ధేంచపానమేత్ । తస్మాత్సర్పవిషంయాతితథోషణఘృతేనచ ॥

తా॥ మైలుతుత్తము - వస - మ్రంగకాయలు - వీటినితగుమాత్రముగ గ్రహించియుదకములోనూరి ఆవుపాలలోకలిపి పానముజేసిన వమనంబై సర్పవిషము హరించు. మఱియు మిరియాలను చూర్ణముచేసి నేతిలోకలిపి యుష్ణముజేసి భక్షించిన సర్పవిషము హరించు.

శ్వానవిషశాంతి.

శ్లో॥ శ్వానస్యాపివిషంహంతిలేపంకుక్కుటవిష్ఠయా । గుడైస్తైలార్కదుగ్ధైశ్చ దేయశ్వానవిషంహరేత్ ॥

తా ॥ కుక్కకరచిన స్థలంబున కోడిమలము నైనను. లేక - బెల్లము - తైలము జిల్లేడుపాలు - వీటిని నేకము జేసియైనను, లేపనము జేయుచుండిన కుక్కకాటు విషము హరించు.

శ్లో ॥ ఉన్మత్తశ్వానదంష్ట్రాణాంతుమార్కదళసైంధవమ్ । సుఖోష్ణాపః పిబేత్పీడాత్రిదినాం తేసుఖావహా ॥

తా ॥ నెయ్యి - కలుబందరసము - వీటిని నేకము జేసి కించిదుష్ణము జేసి సాంగశీతలమైన నందొకింత సైంధవలవణము కలిపి మూడుదినంబులు ప్రాతస్సాయంకాలంబులయందు త్రాగిన వెఱ్ఱికుక్క కాటువిషము హరించు.

శ్లో ॥ తైలంతిలానాం కలలంగుడంచక్షీరంతథార్కస్యసమమేవపీతమ్ । అలర్కముగ్రంవిషమాశుహంతిసద్యోష్ణభవంవాయురివాభ్రబృందమ్ ॥

తా ॥ వెఱ్ఱికుక్కకాటుచే క్షీణింపుచుండెడి నరుడు నూనె-నువ్వులచూర్ణము-బెల్లము-జిల్లెడుపాలు- వీటిని నేకము జేసి త్రాగిన వెఱ్ఱికుక్క కాటుచే జనించిన విషము హరించు-మఱియు జిల్లెడుపాలు, జెముడుపాలు, తెల్లగడ్డలు, వసనాభిమొదలగు వాని సేవనచే దోషము జనించినందువలన కృశింపుచుండెడినరుడు పైజెప్పిన ద్రవ్యములను శరీరమునకు లేపనము జేసికొనిన నదిహరించు.

శ్లో ॥ యత్ప్యాశుకరసూలంచమరిచంకర్షభక్షణాత్ । తద్వ్రణంతత్క్షణాదేవదహేల్లోహశలాకయా ॥

తా ॥ గుమ్మడువేళ్లు (౨) తులములు - మిరియాలు (౨) తులములు - వీటిని యుదకముతో నూరి ముద్దచేసి ప్రతిదినంబును భక్షింపుచుండిన వెఱ్ఱికుక్కకాటుచే గలిగిన వ్రణము శీఘ్రముగ మానును. మఱియు కరచిన స్థలంబున తత్క్షణంబుననే యినుపశలాకుతో రక్షలు వేయవలయును.


దుష్టజంతువికారశాంతి.

శ్లో ॥ వికంక్రౌంచజలేఘృష్ట్వానిత్యంపిబతియోనరః । తస్యోచరేదుష్టజంతోర్విషంనశ్యతితత్క్షణాత్ ॥

తా ॥ క్రౌంచపక్షిమలములను జలముచేనూరి ప్రతిదినము పానము సేయుచుండెడి నరుని దుష్టజంతువులు కరచినను వానివిషము శీఘ్రముగ నశించు.

వృశ్చికవిషశాంతి.

శ్లో ॥ హింగుకర్పూరయోఘృష్ట్వాదయోంపరిచదాపయేత్ । వృశ్చికస్యవిషంహంతిరజనీంవ్యాపరిర్యథా ॥



తా॥ మంచియింగువ - జిల్లేడుపాలు - వీటిని సమముగనూరివృశ్చికదష్టమై నస్థలంబునపదేపదేలేపనము చేయుచుండిన "సూర్యుడు వుదయించుటచే అంధకారముతొలంగుభంగి" వృశ్చికవిషము హరించు.

శ్లో॥ బాణపుంఖరసోపీతో మేఘనాదరస స్తథా।శర్కరాసహితంపానంవిషంవృశ్చికజంహరేత్ ॥

తా॥ వెంపలిరసము - చిత్రికూరరసము - కలకండ - వీటిని సేకము జేసి పానము జేసిన వృశ్చికవిషముహరించు.

గృహగోధికావిషశాంతి.

శ్లో॥ కటుత్రయంసింధుకరంజబీజంద్వయంనిశాయాః కపికచ్ఛబీజమ్ । సహాంతిపానేనవిలేపనేనవిషంసమస్తంగృహగోధికాయాః॥

తా॥ శొంఠి - పిప్పలి - మిరియాలు - సైంధవలవణము - కానుగవిత్తులు-పసపు - మానిపసపు - దురదగొండివిత్తులు - వీటిని ఉదకముతోనూరి త్రాగినను-లేక లేపనము జేసికొనినను, గృహగోధిక (బల్లి) మొదలగువాని విషదోషములు హరించు.

శరటవిషశాంతి.

శ్లో॥ అర్కమూలంవచాచూర్ణంపీతంశీతేనవారిణా। తస్యశరటవిషంసద్యశ్శాంతిర్భవతినిశ్చితమ్ ॥

తా॥ జిల్లేడువేరు - వస - వీటినిచూర్ణము జేసి శీతోదకముతో పానముచేసిన తొండలుకరచినందుచే జనించినవిషదోషము హరించు.

మూషకవిషశాంతి.

శ్లో॥ సితాయాఃపలమానంతుబాణపుంఖరసఃఫలమ్ । యఃపిబేత్ప్రాతరుత్థాయమూషకస్యవిషాపహమ్ ॥

తా॥ రెండుతులముల కలకండతో రెండుతులముల వెంపలిరసముకలిపిప్రాతఃకాలంబున మేల్కొనినతోడనే త్రాగిన యెలుకకాటుహరించు.

శ్వేతమూషకకృతగ్రంధివిషశాంతి.

శ్లో॥ ఊర్ధ్వాత్తుపతితంమూషంశ్వేతవర్ణంసుదారుణమ్।పాతస్థానేభవేద్గ్రంధిస్స్యగ్రధిర్న్మృత్యుదాయికా । శస్త్రేణగ్రంధింవిస్ఫోట్యఖరస్యశకృతంక్షిపేత్। తేనదుష్టస్యగ్రధితోవికృతేశ్శాంతికృద్భవేత్ ॥

తా ॥ అతిదుష్టమగు శ్వేతమూషకము ఊర్ధ్వంబుగనుండి శరీరముమీద పడె నేని నచట గ్రంథులు జనించిమరణంబుగలుగు - గావున గ్రంథులు జనించిన తోడనే వానిని శస్త్రముచే గొంచెముగ గీచి సందుగాడిదెపెంటికలను లేపనము చేసిన యా గ్రంథులు శమించు.

సింహబాలవిషశాంతి.

శ్లో ॥ మధోశ్చపలమానంతుదినంవింశతియఃపిబేత్ । తస్యాసింహస్యబాలస్యవిషంనస్యాత్కదాచన ॥

తా ॥ పూటకుపలప్రమాణము చొప్పున యిరువదిదినములు తేనెను పానము జేసిన వ్యాఘ్రరోమ జంతువిషము నివృత్తియగు.

భ్రమరమక్షికయోర్విషశాంతి.

శ్లో ॥ మహిషీనవనీతంచటంకణైస్సహమర్దయేత్। మాక్షికభ్రామరస్యాంతంనాగఫేనేనతత్సమమ్ ॥

తా ॥ బఱ్ఱెవెన్న - వెలిగారము - వీటిని సమముగ నేకముచేసిమర్దించి శరీరమునకు లేపనముజేసికొనిన తుమ్మెదలు, అడవియీగెలు మొదలగు దుష్టజంతువుల కాటుచే జనించిన విషవికారము సగాహరించు. మరియు, నల్లమందుచేజనించిన వికారము సగాహరించు.

కర్ణప్రవేశజోరీగలు మొదలగువానికిశాంతి.

శ్లో ॥ కర్ణప్రవేశేఖర్జూరతత్కర్ణేమూత్రకంక్షిపేత్ । తథాచతిలతైలంచఢంకేవత్సస్యశ్లత్థకమ్ ॥

తా ॥ గోమూత్రము - మంచినూనె వీటినినేకముజేసి కించిదుష్ణము చేసియైనను లేకఆవుదూడపేడలో రసముతీసియైనను, చెవిలోవేయుచుండిన చెవిలో జోరీగలు మొదలైనవి ప్రవేశించినందుచే జనించు వికారములు హరించు.

శ్లో ॥ జిహ్వాయాస్తాలుకాయోగాదమృతం స్రావయేత్తుయత్। విలిప్తంతేనదంనస్యసిర్విషంత్క్షణమాత్రతః ॥

తా ॥ వనమక్షికములు కరచినస్థలంబున లేచినదద్దులకు మనుజులయొక్క జొల్లును లేపనముజేసిన నవితోడనే నదృశ్యంబులగు.

మూషకాద్యల్పజంతువిషశాంతి.

శ్లో ॥ భల్లాతకఫలంముస్తాకపికచ్ఛుఫలంతథా । రాలసిత్థార్ధ

ఏతేషాంచూర్ణధూపప్రభావతః । మూషకామశకామక్షీమత్కుణా విషకీటకాః । పలాయంతేగృహంముక్త్వాయధాయుద్ధేతికాతరాః ॥

తా ॥ జీడిగింజలు - జిల్లేడుకాయలు - తుంగముస్తెలు - తీటకోవెలకాయలు - యక్షధూమము - తెల్ల ఆవాలు-వీనిని చూర్ణముచేసిగృహములోధూపమువేసిన " యుద్ధమున పిరికితనముగలవారు బయిలుగిడుభంగి " ఎలుకలు, దోమలు ఈగలు - నల్లులు, విషజంతువులు, ఇవి పలాయనంబులగు.

శ్లో ॥ అర్కమూలంచవార్తాయాభావితంహ్యగ్నినాసహ। కటుతైలాక్తదీపస్థా నిశాయాంమత్కుణాపహా ॥

తా ॥ జిల్లేడువేరుపట్ట - వార్తాయమూలము - వీటిని ఎఱ్ఱచిత్రమూలపురసములో భావనచేసి యందావనూనెకలిపి దానిలోవత్తినితడిపి రాత్రులయందు దీపమువెలిగించిన నల్లులునశించు.

యూకాదిదంశనవిషశాంతి.

శ్లో ॥ శ్రీమూలంగోజలేఘృష్ట్వాదేహే లేపంచకారయేత్ ।యూకాచలిక్షకాసావానాశయంత్యపితత్క్షణాత్ ॥

తా ॥ నూరేడువేరును గోమూత్రములో గంధముతీసి దేహమునకులేపనముజేసికొనిన పేలు, ఈరు, చీరపేలు, మొదలగు సమస్తస్వేదజములుతోడనే నశించు.

శ్లో ॥ శిలాగంధకగోమూత్రవిడంగంకటుతైలతః । ఏషాంలేపే భవేచ్ఛాంతిస్స్నానాయూకాచలిక్షకా ॥

తా ॥ శిలాజిత్తు - గంధకము-వాయువిడంగములు - వీటినిచూర్ణముచేసిఅందు గోమూత్రము, ఆవనూనెకలిపి శరీరమునకు లేపనముజేసికొనిన పేలు, ఈరులు, చీరపేలుమొదలగునవి యన్నియు నశించు.

భ్రమరకృతజలోదరరోగశాంతి.

శ్లో ॥ షట్పాదేచోదరేప్రాప్తేజలోదరఃప్రజాయతే । తస్యాశుపిప్పలీదేయావికృతేశ్శాంతకృత్సదా ॥

తా ॥ ఉదరములో తుమ్మెద ప్రవేశించుటచే జలోదరరోగము జనించు -కావున ప్రత్యహము పిప్పళ్లుసేవింపుచుండిన తుమ్మెదవల దోషజనిత వికారముశమించు.

సర్వవిషములకు అనుపానము.

శ్లో ॥ తైలంచామ్లంతథాన్నిద్రాంవర్జయేద్విషపీడితః । తండులంఘృతదుగ్ధంచశ్రేష్ఠపథ్యంవిషాతురే ॥

తా॥ మూర్ఛ, భ్రమ, నిద్ర మొదలగువానిని విషపీడితులువర్జింపవలయు. అట్టి వారికి బియ్యపుఅన్నము - నెయ్యి - ఆవుపాలు - యివి హితకరంబులుగనుండు.

శ్లో॥ ధాతోస్తథోపధాతోశ్చ విషం స్థావరజంగమమ్ । సర్వేషాం వమనం శ్రేష్ఠం విరేకశ్చ తథైవ చ ॥

తా॥ ధాతూపధాతుజనితవిషవికారములకును, స్థావరజంగమాదివిషవికారములకును, వమనవిరేచనములకివ్వవలయు.

సమస్తవిషవికారములకు సామాన్యౌషధము.

శ్లో॥ ఖండాజ్యాక్షౌద్రికారేక్షుసదా దేయంచ భేషజమ్ । సితామధుఘృతపయస్తండులంహాహిషంశకృత్ ॥

తా॥ కలకండ - తేనె - నెయ్యి - పాలు - బత్తెపేడరసము ఇవి సందిగ్ధవిషములకు హితకరములుగనుండు.

శ్లో॥ పృథక్పృథక్సదా దేయం శ్వానస్య చ విషం వినా । అలర్కేదూషితమన్నంచ జలం పశ్చాత్ప్రలాండునా ॥

తా॥ వెఱ్ఱికుక్కవిషమునకు తప్ప యితరఅన్నివిషములకును పైజెప్పినకలకండా మొదలగువానిని వేర్వేరుగనివ్వవలయు - మఱియు వెఱ్ఱికుక్కవిషమునకు వేడియన్నము - ఎఱ్ఱగడ్డలరసము, ఇవిహితకరములుగనుండు.

ఇత్యనుపానమంజర్యాం జంగమవిషశాంతి ప్రకరణంనామ
చతుర్థస్సముద్దేశః.

ధాతూపధాతుమారణరోగానుపానప్రకరణము.

శ్లో॥ అథ ధాతస్సంప్రవక్ష్యామి ధాతూపధాతుమారణమ్ । రోగాణామనుపానంచ సంక్షేపాత్కథ్యతేధునా ॥

తా॥ ఇక ధాతురూప ధాతుమారణంబులను, రోగానుపాన విశేషంబులను సంక్షేపముగ వచియించెద.

పారదోత్పత్తి.

శ్లో॥ స్కంధంచాత్రా తారకహింసార్థం కైలాసే ప్రార్థితస్సురైః । కరుణాత్మా మహాదేవః పార్వతీవల్లభశ్శివః । రతేశ్శంభోశ్చ్యుతం రేతో గృహీతం వహ్నినా ముఖే । క్షిప్తం తేన చతుర్దిక్షు మాయాం తత్పృథక్పృథక్

సౌమ్యాదిదిక్షిప్తస్యాం తేగౌరీశాపాన్న కార్యకృత్ । పశ్చిమాయాం తుయత్క్షిప్తంసదిశత్సర్వకార్యకృత్ । ఏషోత్పత్తిస్సమాఖ్యాతా పారదస్యమనీషిభిః ॥

తా ॥ తారకాసురవధార్థమై కార్తికేయుని జనింప జేయవలయునని కరుణాత్ముండును, పార్వతీవల్లభుండును నగునీశ్వరుని దేవేంద్రుడు మొదలగు సమస్తదేవతలు ప్రార్థించిననతండు కార్తికేయజననిమిత్తమై పార్వతితో సంయోగము జేయునెడ వీర్యము పతనంబయ్యె - దానిని అగ్ని గ్రహించి దానిని భరింపనేరక భూమియందు విడిచినది నలుదిక్కులయందు వ్యాపించె. ఉత్తరదిశయందు పడినరసము గౌరీశాపముచే నిష్ఫలంబగుటంజేసి నదియే కార్యమందు నుపయోగింపదనియు, పశ్చిమదిశయందు పడినరసము సమస్తకార్యములకునుపయోగించుననియు, ఆయుర్వేదవేత్తలు వచించెదరు.

పాదరవర్ణభేదములు.

శ్లో ॥ శ్వేతవర్ణోద్విజస్స్యాతో రక్తఃక్షత్రియసంజ్ఞకః । పీతవర్ణో భవేద్వైశ్యఃకృష్ణాస్తుశూద్రజాతయః ॥

తా ॥ శ్వేతవర్ణముగలరసము బ్రహ్మజాతియనియు, రక్తవర్ణముగల రసము క్షత్రియజాతియనియు పీతవర్ణముగలరసము వైశ్యజాతియనియు కృష్ణవర్ణముగలరసము శూద్రజాతియనియు పలుంగు.

శ్లో ॥ నాగోవంగోమలోవహ్నిశ్చాంచల్యంచవిషంగిరిః । అసహ్యాగ్నిర్మహాదోషాస్స్వభావాత్పారదేస్థితాః ॥

తా ॥ పాదరసమున స్వాభావికముగ నాగ, వంగ, గిరి, అసహ్యాగ్ని, మొదలగుమహాదోషంబులుగలవు - అవి నివారించుటకై అష్టాదశసంస్కారముల జేయవలయు.

పాదరసగుణము.

శ్లో ॥ సూతష్షడ్రసయుక్త్రిదోషశమనస్సర్వామయధ్వంసకృత్ । కాంక్షాకామవివర్ధనోతిబలకృత్సిద్ధిసుధాయాశ్శివః । చక్షుష్యస్స్మృతిపదోమరణహృద్దార్ఢ్యక్యజిద్వృద్ధికృత్ । జాడ్యఘ్నంక్రిమికుష్ఠహాకనకకృత్సంయోగవాహీరసః । శుష్కేంధనమహారాశిం యద్వద్దహతిపావకః । తద్వద్ధాతుగతాంసూతోరోగాన్దోషత్రయోద్భవాన్ ॥

తా ॥ పాదరసము షడ్రసములతో గూడినదై త్రిదోషశమనకారిగను, ఆమసంబంధ దోషముల హరింపంజేయునదిగను, కామమును వృద్ధిచేయునదిగను, కడుబల

కారిగను, అమృతతుల్యముగను, శివస్వరూపిగను, చక్షురింద్రియమునకు ప్రకాశము గలుగంజేయునదిగను, స్మృతి - రూపము, వీటినిగలుగంజేయునదిగను, మృత్యువు-ముదిమి, వీటిని జయించునదిగను, శరీరవృద్ధిని గలుగంజేయునదిగను, జాడ్యము, కృమి, కుష్ఠు, వీనిని హరింపజేయునదిగను, కాంతినిగలుగంజేయునదిగను, అనుపానములచేసమస్తరోగములను నశింపజేయునదిగను, నుండుటయేగాక "అగ్ని యెండిన కట్టెలసమూహమును దహించుమాదిరి" ధాతుగతత్రిదోషంబులను దహింపంజేయు.

హింగులోత్థరసము.

శ్లో॥ జంబీరనింబనీరేణమర్దితంహింగుళందినమ్ । ఊర్ధ్వపాతనయంత్రేణగ్రాహ్యస్స్యాన్నిర్మలోరసః । కంచుకైర్నాగవంగాద్యైర్నిర్ముక్తోరసకర్మణి ॥

తా॥ ఎనిమిదితులముల యింగిలీకమును నిమ్మపండ్లు, పారిజాతము, వీటిరసములతో ఖల్వమున నొకదినము మర్దించి యెండనెండించి పిదపదానిని నొకగట్టికుండలో నునిచి పైనమఱియొకకుండబోర్లించిచీలమన్నుచేయుటచే ఊర్ధ్వపాతన యంత్రమని పలుంగెదరు నాకుండలను గాఢాగ్నిచే రెండుఝాములు వండుటయగాక పైకుండమీద తడిపినవస్త్రమునుచుట్టి దానిపైకొంచ కొంచముగ శీతోదకమును పదేపదేప్రోక్షింపుచుండవలయు - ఇటులంజేసిన నారసము పైకుండకెగసి ధూమాకారముగవ్యాపించియుండు-పిదప నాయూర్ధ్వపాతనయంత్రమునుస్వాంగశీతలమునగ్రహించినదానికి జేసియుండెడి చీలమన్నును బహుజాగ్రతగ నూడదీసి పైకుండలో ధూమాకారముగవ్యాపించి యుండురసమును వరాహకట్టితోగీచుచూండిన నందురసముజనించు. పిదపనారసమును నాలుగుమార్లని, అయిదుమార్లనైన వస్త్రములోవడియకట్టినన దినాగవంగాదిసప్తకంచుకదోషరహితంబునగు. ఇట్టిరసమును సర్వౌషధములయందు నుపయోగింపందగు.

రసశుద్ధిక్రమము.

శ్లో॥ జంబీరోత్థద్రవేణైవ పారిభద్రద్రవేణవా । యామంసమ్మర్దయత్నేనరసోగ్రాహ్యస్సునిర్మలః ॥

తా॥ పైరసమును ఖల్వమునవైచి నొకఝామువరకు నిమ్మపండ్లరసముచేనేని, పారిజాతపత్రరసముచేనేని, మర్దించి యెండనెండించిన శుద్ధియగు.

వాక్యమ్॥ ఊర్ధ్వపాతనాదవిశిష్టపారదేనపుంసకత్వమస్తితదుక్తంబోధనసంస్కారేతస్స్యాత్ ॥ బలప్రకర్షాయచదోలికాయాంస్వేదోప్య రసస్సైంధవచూర్ణగర్భే ॥

తా ॥ ఊర్ధ్వపాతరసములకన్నిటికిని నపుంసకదోషము గలదు- అదినివృత్తించుటకై నొకకుండలో సగము నీళ్ళుబోసి అందొకసేరు సైంధవలవణమును నూరి కలిపి దృఢమయిన వస్త్రమును నాలుగుమడతలుగ మడిచి యందు నింగిలీకరసము నునిచి దారముతో గట్టిగ మూటగట్టి దానిని పైసైంధవలవణము జలములో మునుగునటుల కట్టి యందలి జలమిగురువరకు అహోరాత్రములు గాఢమధ్యమవహ్నులచే డోలాయంత్రమున వండవలయు - ఇదేప్రకారము రెండవదినము సగా జేయవలయు- ఇటుల జేసిన రసము నిర్దోషముగనగు.

సామాన్యషడ్గుణబలిజారణము.

శ్లో ॥ క్షుద్రభాండేరసంకృత్వా వాలూకాయంత్రమధ్యమమ్। షడ్గుణంగంధకంతత్రక్షిపేదల్పాల్పకంశనైః । తైలరూపోయథా గంధస్త్ర తోవతారయేద్ధ్రితమ్ । సాంగశీతో దృఢో గంధే స్ఫోటయిత్వా రసం నయేత్ । సర్వరోగేషు దాతవ్యో రసో వ్యాధినిసూదనః ॥

తా ॥ ఒకచిన్నకుండను యిసుకతోపూరించి దాని మధ్యమున ఇంగిలీక రసముగల మరియొకచిన్నకుండనునిచి పొయిమీదబెట్టి మధ్యనునిచిన కుండయందలిరసము పైశుద్ధిజేసిన గంధకచూర్ణమును వేయుచుండవలయు - ఇటులవేసిన గంధకము కరిగిన తోడనే మరల గంధకములను వేయవలయు - ఇత్తెఱంగున రసముఆరింతల గంధకమును భక్షించునటుల జేయుటయ షడ్గుణగంధక జారణమనంబడు - ఇట్టిరసమును సమస్త రోగములయందు ఉపయోగించుట మిగుల శ్రేష్ఠమని ఆయుర్వేదవేత్తలు వచించెదరు.

జారణఫలము.

శ్లో ॥ సర్వపాపక్షయేజాతే ప్రాప్యతే రసజారణాత్ । తత్ప్రాప్తౌ ప్రాప్యమేవంస్యాద్విజ్ఞానం ముక్తిలక్షణమ్ । యావద్దినాని వహ్నిస్థో జారణే ధార్యతే రసః । తావద్వర్షసహస్రాణి శివలోకే మహీయతే ॥

తా ॥ రసజారణచే సర్వపాపక్షయంబును, భుక్తిముక్తులును, విశేషజ్ఞానంబును, రసజారణనిమిత్తము, అగ్నిని యెన్నిదినములు స్థాపించెదరో అన్ని సహస్ర వత్సరములు శివలోకప్రాప్తియు గలుగునని పరమేశ్వరుడు వచించె.

శ్లో ॥ దినమేకం రసేంద్రస్య యో దదాతి హుతాశనమ్ । ద్రవంతి సర్వపాపాని కుర్వన్నపి నలిప్యతే ॥

తా ॥ రసమునందు నొకదినము అగ్నిదానము చేసెడినరుడు వ్యక్తిసంపూర్ణభూతుడై సర్వపాపవిముక్తుడగు.

శ్లో ॥ శుకపుచ్ఛసమః ప్రోక్తో యోనవనీతసమప్రభః । మసృణఃకఠిన స్నిగ్ధో గంధకశ్శ్రేష్ఠఉచ్యతే ॥

తా ॥ చిలుకపుచ్ఛమువంటివర్ణంబును - వెన్నవలెమృదువుగను, చిక్కని పాకముగలదిగాను కఠినస్నిగ్ధములుగను, నుండెడి గంధకము శ్రేష్ఠంబని ఆయుర్వేద వేత్తలు వచించెదరు.

గంధకశుద్ధి.

శ్లో ॥ లోహపాత్రేవినిక్షిప్యఘృతమగ్నౌప్రతాపయేత్ । తప్తే తప్తేతత్సమానంప్రక్షిపేద్గంధకంతజః । విద్రుతంగంధకంజ్ఞాత్వాదుగ్ధమధ్యేనిధాపయేత్ । ఏవంగంధకశుద్ధిస్స్యాత్సర్వకార్యేషుయోజయేత్ ॥

తా ॥ లోహపాత్రములో నాకింత గంధకచూర్ణమును నేతినివైచి నిప్పులమీద నునిచి కరిగించి పిదప శేషించిన గంధకచూర్ణమును అందువైచి నది ద్రవించినతోడనే దానిని ఆవుపాలలోబోసిన శుద్ధియగు - ఇట్టిగంధకమును సర్వౌషధములయందు నుపయోగింపందగు.

ధాతుసంఖ్య.

శ్లో ॥ కనకతారకతామ్రకతీక్ష్ణకత్రపుభుజంగమారకమేవచ । ఇతివదంత్యపిధాతుగణంబుధాస్సకలశాస్త్రమతేవ్యతివిస్తరాత్ ॥

తా ॥ సువర్ణము, రౌప్యము, తామ్రము, లోహము, ఇనుము, సీసము వంగము అనునవి ధాతుగణంబులని ఆయుర్వేద వేత్తలు శాస్త్రములయందును వక్కాణించెదరు.

సువర్ణసంఖ్య.

శ్లో ॥ ప్రాకృతంసహజవహ్నిసంభవంఖ్యాకగోద్భవరసేంద్రవేధజమ్। హేమపంచవిధమాహురాదరాద్బాలబోధనవిధానకారణాత్॥

తా ॥ సువర్ణము ప్రాకృతము, సహజము, అగ్నిసంభవము, ఆకరోద్భవము రసేంద్రవేధము, అన నైదువిధములుగ బాలబోధార్థమై చెప్పబడియె.

సువర్ణపరీక్ష.

శ్లో ॥ యద్ధేమతప్తంశుచివహ్నియోగాచ్ఛ్వేతంసురక్తం యదివాకరస్థం । గ్రాహ్యంచశుభ్రత్వమధోభజేద్యత్త్యాజ్యంసువర్ణంభిషజాం పరైస్తత్ ॥

తా ॥ ఏసువర్ణమును అగ్నిలో కాచిన శీతలనుగను - ఎఱ్ఱవర్ణముగలదిగను ఉండెడినో యది అకరోద్భవమని యెఱుంగవలయు. ఇట్టి దానిని ఔషధములయందు గ్రహింపందగు - ఏసువర్ణమును అగ్నిలో కాచిన శుభ్రవర్ణముగలదిగనుండెడినో దానిని ఔషధములయందు వర్జింపవలయును.

సువర్ణశుద్ధి.

శ్లో ॥ తైలే తక్రే కాంజికే చ గోమూత్రే కౌలత్థానాం సంతప్తావే ర్యాశుద్ధే । హేమపత్రాణి శుద్ధాయంత కాంచనారేత ప్తంత ప్తం దాహాయేత్స ప్తవారాన్ ॥

తా ॥ సువర్ణపు రేకులను అగ్నిలో తప్తముచేసి తైలము, మజ్జిగ. పులికడుగు గోమూత్రము, ఉలవకట్టు, జిల్లేడుపాలు, కాంచనారరసము. వీనిలో ప్రతిదానియందును ఏడేసి మార్లు ముంచిన నది శుద్ధియగు:

సువర్ణమారణము.

శ్లో ॥ తపసియురసోభుజంగమస్వారసకేన విమర్దెపి షోడశాంశే సహాచామ్లజలేన చూర్ణకే సుతప్తరిద్వృష్ట్వాశుభగోలకోవిధేయః । సుశరావపుటేపిగోలతుల్యాశుభగంధకసరిగోలమోచనీయః । అధరోత్తరమాశు సంపుటాస్యాంపరిరుద్ధ్వాపరిపాచదేత్సువహ్నౌ ॥ద్వాత్రింశ వనోపలాస్తుషాడ్వింశతి పరిదేయాస్సతతంపుటేపుటేచ । అపిసప్తపుటైస్సుశుద్ధమేవంపరిసంజాయతఏవ హేమభస్మ ॥

తా ॥ సువర్ణమును రేకులుచేసి మంచిఖల్వమునవైచి దానికి షోడశాంశము తమలపాకులరసము, చింతపులుసు, కొంచముగ నెల్లికాయల పులుసువైచి మర్దించి ఉంటజేసి దానికి సమముగ శుద్ధిచేసిన గంధకమునుగ్రహించి చూర్ణముచేసి యొక మూసలో సగము గంధకమునువైచి దానిపై యీయుంటనునిచి దానిపై శేషించినగంధకమువైచి పిదప దానిమూతిని చిల్లపెంకుచే మూసి చీలమన్నుజేసి యెండించి పిదప దీని నొక శరావమునసునిచి పచనము జేయవలయు. పిదప దానిని అందుండితీసి మరలవై ప్రకారము చేసి ముప్పదియేరుపిడకలతో పుటంబడవలయు - ఇటుల నేడు పుటంబులిడిన సువర్ణము నిర్దోషమగు భస్మంబగు.

సువర్ణభస్మగుణము.

శ్లో ॥ మృతంహాటకం దివ్యకాంతింతనోతిఋతశ్వాసకాసక్షయం

పిత్తవాతౌ । ప్రమేహంగ్రహణ్యాతిసారంచకుష్ఠంజ్వరంహంతిఖాఖండకం దర్పదంచ ॥

తా ॥ శుద్ధసువర్ణభస్మము, గాయము, కాసశ్వాసలు, క్షయము, వాతము, పిత్తము, ప్రమేహము, సంగ్రహణి, అతిసారము. కుష్ఠువు, జ్వరములు. వీటిని నశింప జేయుటయే గాక దివ్యమైన కాంతిని మిగుల కామవృద్ధినిసగా గలుగంజేయు.

శ్లో ॥ స్వర్ణాంతిక్తంకషాయంమధురమతిపయఃస్థాపనంకాంతిదం చ । వృష్యంహృద్యంచబల్యంరుచికరమఖిలంవాగ్విశుద్ధిప్రదంచ । అయుర్దంవైఫలీనాంహరణమచిరతో నాశనందుర్విషాణామ్ । రోగేశోన్మాద మాంద్యజ్వరపరిహరణంసర్వరోగాధినాశమ్ ॥

తా ॥ సువర్ణభస్మము చేదు వగరు, మధురము, గలదిగను మదిమినినశింపం జేయునదిగను, కాంతి, వీర్యవృద్ధి, మనస్సంతోషము, బలము, రుచి, మిగుల బుద్ధి వాక్పటుత్వము, ఆయుర్వృద్ధి వీనిని గలుగంజేయునదిగను, శీఘ్రముగ మదిమి, దుష్టవిషము, ఉన్మాదము, జ్వరము, మొదలగు సమస్తరోగములను నశింపంజేయునదిగను నుండు.

పక్వగుణము.

శ్లో॥ స్వర్ణంవిదత్తేఖిలరోగనాశంకరోతిసౌఖ్యంప్రబలేంద్రియత్వమ్। శుక్రస్యవృద్ధింబలతేజవృద్ధిం క్రియాసుయుక్తించయుతంచహేమమ్॥

తా ॥ దోషరహితమగుసువర్ణభస్మము సమస్తరోగ నాశనంబును, ఇంద్రియములకు దృఢత్వమును, శరీర సౌఖ్యమును శుక్రబలతేజో వృద్ధులను సమస్త శోధనాది క్రియలను జేయునదిగనుండు.

అపక్వదోషము.

శ్లో ॥ బలంచవీర్యంహరతేనరాణాంరోగవ్రజంపోషయతీహకాయే । అసౌఖ్యకారశ్చసదైవ హేమ్నఃఅపక్వదోషాన్మరణంకరోతి ॥

తా ॥ దోషముగల సువర్ణభస్మసేవనచే బలవీర్యముల నాశనంబును, శరీరమున రోగప్రాబల్యంబును, సదా అసౌఖ్యంబును, మరణంబును, గలుగు.

రౌప్యభేదములు.

శ్లో ॥ త్రివిధం పరికీర్తితంచరూప్యంఖ నిజం వంగజవేధజేతథైవ అజలోక్యరసాదధీంశ్చగృధ్ధాఙ్కసకలైర్వ్విశారదైశ్చ ॥

తా॥ రౌప్యము ఆకరోద్భవ, వంగోద్భవ, వేధోద్భవములని త్రివిధంబులుగ నుండునని రసౌషధి ఆనుగ్రంథముల నవలోకన జేసిన వైద్యవేత్తలు వచించెదరు.

రౌప్యపరీక్ష.

శ్లో॥ ఉద్భేదంగజంవేధజంచైవ గ్రాహ్యాయతో వైస్తుశుభ్రత్వ మేకంమృదుత్వమ్ । అతో గ్రాహ్యమేవంఖనిస్థంచ రూప్యంతశ్శ్వేతవ ర్ణంనకోమాల్యయుక్తమ్ ॥

తా॥ వంగజ, వేధజములననీరెండు రౌప్యములు కోమలమాగను, శుక్లవర్ణము గను, నుండుటంజేసి నవి గ్రాహ్యంబులుగ నుండుననియు, మాళవ దేశోద్భవమగు ఆకరోద్భవము కోమలముగనుండక శ్వేతవర్ణముగ నుండుటంజేసి నది అగ్రాహ్యమ నియు, వైద్యవేత్తలు వచించెదరు.

రౌప్యదోషము.

శ్లో॥ తాపోరోధో భ్రాంతివాంత్యౌచరూప్యేదోషాహ్యేతేశో ధనంకీర్త్యుష్యే । తైలేతక్రేసంక్షిపేత్కుంభితో వే తప్తంవారాన్సప్త వర్గేచసప్త ॥

తా॥ రౌప్యమునకు సంతాపము, రోధము, భ్రాంతి, వమనము, అనునాలుగు విధదోషంబు లుండుటంజేసి నవి హరించుటకై దానిని ప్రతిమారు అగ్నిలోతప్తముచేసి నూనె, మజ్జిగ గున్నుగడు ఉలుకురసము, మూత్రవర్గము, వీనిలో ప్రతిదానియందును ఏడేడుమార్లు ముంచవలయు. ఇటులంజేసిన నందలి దోషము హరించు.

రౌప్యమారణము.

శ్లో॥ తారపత్రసమసూతగంధకే కాంజికేనసహితేవిలేపయేత్ । గర్భగుప్తశుభయంత్రకే క్షిపేత్స్వచ్ఛవహ్నిదినేసువహ్నినా ॥

తా॥ పైజెప్పినటుల శుద్ధిజేసిన వెండిని పలచనగ రేకులు జేయించి పిదప వానికి సమముగ శుద్ధిజేసిన పాదరసమును, శుద్ధిజేసిన గంధకమును జేకొని కాంజికముతో నూరి ఆవెండి రేకులకు దళము లేపనముజేసి యుండించి స్వచ్ఛాగ్నితో పాకము చేసినను, లేక పిడకలతో గొప్ప పుటంబిడినను, నది భస్మంబగు. పిదప దీనిని యిట్టెయగునసే నాలుగుమార్లు జేయవలయు.

రౌప్యభస్మగుణము.

శ్లో॥ తారంచ తారయతిరోగసముద్రపారం దేహస్యసౌఖ్యకృ దలంపలితాపహంచ । హంతీహరోగవిషదోషమలంప్రసహ్యావృష్యంపున ర్నవతరంకురుతేచిరాయుః ॥

తా ॥ శుద్ధరౌప్యభస్మము సముద్ర సమానంబగు రోగంబులను, ముదిమిని దోషయుక్తమగు విషము రోగములు, దోషములు, వీటిని నశింపజేయుటయేగాక శరీర సౌఖ్యంబును, మిగుల బలంబును, చల్లదనమును, వీర్యవృద్ధిని గలుగంజేసిచిరకాలమువరకు జీవించి యుండునటులంజేయు.

శ్లో ॥ తారంరోగసముద్రపారగ మహోపిత్తాపహంవాతజిద్గుల్మశ్లేష్మవిషార్తిమేహశమనంక్షుత్కారసందాయకమ్ । శ్వాసప్లీహయకృద్వలీపలితజిత్పాండ్వార్తిశోకాపహంకాసక్షీణక్షతక్షయాపస్మారశమనం దీర్ఘాయుషంపుష్టిదమ్ ॥

తా ॥ రౌప్యభస్మము సముద్రమువంటి రోగముల తరింపజేయుదగినదిగను, పిత్తము, వాతము, గుల్మము, శ్లేష్మము, విషబాధ, ప్రమేహము, పాండు, శ్వాసప్లీహము, యకృత్తు, ముదిమి, పాండురోగము, శోకము, కాస, క్షీణత్వము, గాయములు, క్షయరోగము, వీటిని నశింపజేయునదిగను, నుండుటయేగాక ఆయుర్వృద్ధి, శరీరపుష్టి వీనిని సదా గలుగంజేయునదిగనుండు.

అపక్వదోషము.

శ్లో ॥ తారంచ దేహస్యకరోతి తాపంకోష్ఠంగతం వాంఛతి శుక్రనాశమ్। అపాటవంవీర్యబలప్రహాణింమహాగదాన్పోషయతీహ కాయే॥

తా ॥ అశుద్ధమగు రౌప్యభస్మము శరీరమున జ్వరతాపము, మలముంబోలిన దుర్గంధము, శుక్రక్షయము, దౌర్బల్యము వీర్యహాని, రోగప్రాబల్యము, వీటినిగలుగంజేయు.

తామ్రసంజ్ఞ.

శ్లో ॥ మ్లేచ్ఛంచనైపాలమథోవదంతిశుల్బంనిసర్గా ద్వివిధంపరేషు । యత్తామ్రనాచ్ఛ్యామతమాచకాంతిస్తన్నామకంమ్లేచ్ఛకమాహ హేయమ్ । యత్తామ్రనాద్రక్తతమాచకాంతిర్నైపాలకం గ్రాహ్యమథోభిషగ్భిః । అతఃపరంతామ్రసమాశ్రితాంశ్చదోషాంశ్చవక్ష్యేబహుధావిలోక్య ॥

తా ॥ తామ్రము, మ్లేచ్ఛ నేపాళజనితములన ద్వివిధంబుబుగ నుండుననిరసజ్ఞులగు వైద్యవేత్తలు వచించెదరు. అందు ప్రక్షాళనము చేసినను మిగుల శ్యామవర్ణముగ నుండునది మ్లేచ్ఛజాతియనియు, రక్తవర్ణముగనుండునది నేపాళదేశజనితమనియు పఱంగు - అందు కడపటిది శ్రేష్ఠముగ నుండుటచేదానిని గ్రహింపందగు - ఇక తామ్రము నాశ్రయించియుండెడి సర్వదోషంబుల అనేకశాస్త్రముల నవలోకనచేసివచించెద.

తామ్రదోషము.

శ్లో ॥ వాంతిర్భ్రాంతిస్సంక్లమస్తాపశూలేకండుత్వంవై రేచతా వీర్యహంతా । అష్టౌదోషాఃకీర్తితాస్తామ్రమధ్యే తేషాంసర్వంశోధనం కీర్తయిష్యే ॥

తా ॥ తామ్రమునందు వాంతి, భ్రాంతి, సంక్లమము, తాపము, శూల, కండుత్వము విరేచనము, వీర్యహాని, వీనిని గలుగఁ జేసెడి అష్టవిధదోషంబులుండుటచే నది హరిం చుటకై చేయదగిన శుద్ధిక్రమంబును వచించెద.

తామ్రశుద్ధి.

శ్లో ॥ తక్రేతైలేగోజమూత్రేచవాంతింభ్రాంతింహన్యాత్కాం జికంకౌలధాన్యైః । వహ్నిస్థందోషసంక్లమంయాత్తాపంహన్యాత్త్రింత్రి ణీనింబుతోయమ్ ॥

తా ॥ తామ్రపు రేకులను నిప్పులో కాచి మజ్జిగ, మంచినూనె, గోమూత్రము వీనిలో ప్రతిదానియందు నేడేడుమార్లు ముంచిన నందలి వాంతి దోషంబును, పుల్లనికలి ఉలవకట్టు, వీనిలో ప్రతిదానియందు నేడేడుమార్లు ముంచిన నందలి భ్రాంతి దోషంబును, ... వీనిలో ప్రతిదానియందు నేడేడు మార్లు కాచిముంచిన నందలి సంక్లమదోషంబులును, చింతపండుపులుసు, నిమ్మపులుసు, వీనిలో ప్రతిదానియందు నేడేడుమార్లు కాచిముంచిన నందలి తాపదోషంబును హరించు.

శ్లో ॥ శూలం ... కండుతాంచ । రేచం ... ద్రాక్షా వీర్యహంతారమాశు ॥

తా ॥ మఱియు తామ్రపురేకులను కాచి ముంచి కలబంద దిరిసెనపుష్పవీటిరసములలో నేడేడు మార్లు ముంచిన నందలి శూలదోషమును, ఆవుపాలు, ఆవునెయ్యి వీటిలో నేడేడు మార్లు ముంచిన కండూదోషంబును, అడవికందరసము, పెరుగుమీదినీళ్ళు - వీటిలో ముంచిన విరేచనదోషంబును, తేనె, ద్రాక్షపండురసము వీటిలో ముంచిన వీర్యహాని దోషంబును నశించు.

శ్లో॥ తస్మాదేతేష్వేవ ... తామ్రస్యనూతం ... శోధయేద్వై । సప్తైవం ... తతః పరంశుద్ధతామ్రేణ ... । పత్రాణితామ్రస్య ... విమర్దయే ద్వైద్యపతిః ... ॥

తా॥ తామ్రమును పలచగ రేకులుచేసి అగ్నిలోకాచి తొలుత చెప్పినరసములలో ప్రతిదానియందు నేడేడువార్లు ముంచిన నదిశుద్ధియగు - పిదప దానికిసమముగ శుద్ధిజేసిన పాదరసమును తామ్రపురేకులను ఖల్వములోవైచి యా తామ్రపు రేకులు తెల్లగనగువరకు నిమ్మపండ్లరసముచే ఖల్వమున జక్కగమర్దింపుచుండవలయును.

శ్లో॥ సుశుద్ధగంధంద్విగుణంసుమందంవిమర్ద్దయేద్ధాన్యరసేనసార్ద్ధమ్ । ప్రలేపయేత్తానిచపత్రకాణిక్షిప్త్వాతతోదార్ఢ్యయుతేసుభాండే। నిరుధ్యవాన్యేనశరావకేణప్రపూరయేద్వాలుకయాచభూత్వా। వహ్నార్ద్విదేయోథశనైశ్శనైశ్చయామైశ్చతుర్భిర్హ్రియతేహిశుల్బమ్ ॥

తా॥ పైమర్దించియునిచిన రేకులకు ద్విగుణముగ శుద్ధిజేసిన గంధకమును ధాన్యామ్లరసములో జక్కగమర్దించి తామ్రపు రేకులను లేపనముజేసి యెండించి ప్రమిదలయందునిచి చీలమన్నుచేసి యొకదృఢమైన కుండలోనిసుక, బూడిదెబోసి దాని మధ్యమున చీలజేసిన దానినునిచి నాలుగుఝాములు మెల్లమెల్లగ పాకముచేసిన తామ్రము జక్కగ భస్మమగు.

శ్లో॥ పిష్ట్వార్ధ్యగంధేనపునశ్చఖల్వేసంభావచేత్పూరణజద్రవేన। ఏకందినంనిర్జలనోవిదేయశ్చగాపక్షైరేవగజాద్వయంతే।తతోవిదేయాఃఖలుపంచభావాఃపృథక్పృథక్తేస్మభపంచగవ్యైః। ఈషద్విదేయః ఖలుగంధకోసౌపుటేపుటేనాత్రవిచారణీయమ్ ॥

తా॥ పిదప నాతామ్రభస్మమును దానికర్ధభాగము శుద్ధిజేసిన గంధకమును ఖల్వమునవైచి అడవికందరసముచే భావనచేసిప్రమిదెలయందునిచి చీలమన్నుజేసిఒకదినము అగ్నియందునటులగజపుటంబిడవలయు - పిదపనాతామ్రభస్మమును ఆవుపాలు, పెరుగు నెయ్యి, గోమూత్రము, ఆవుపేడరసము, వీనిచే ప్రత్యేకప్రత్యేకములుగభావనచేసి ప్రతి పుటంబునను కొంచముగొంచముగ శుద్ధిజేసిన గంధకము కలిపి పుటంబిడవలయు.

శ్లో॥ తద్రస్యఖండస్యపుటోవిధేయస్తతఃపరంశుద్ధరసంహిశుల్బమ్ । మయూరకంఠాభమిదంయదాస్యాత్తదామృతంశుద్ధతమంవదంతి। యత్సేవితంచేద్వితనోతినాంతింగోదగ్ధకైర్నైవవిశోధయేత్తత్ । కృష్ణామధూభ్యాంపరిసేవయేత్తద్వ్యగ్రీష్మంశరద్వంచవిహాయమానమ్ ॥

తా॥ పిదప నాతామ్రభస్మమును లేనె, కలకండ, వీనిలో పుటంబులిడిన నది పరిశుద్ధంబగు. మఱియు మయూరకంఠవర్ణంబుగనుండు తామ్రభస్మము పరిశుద్ధమయినదనిచెప్పంబడు - ఇట్టిభస్మంబును సేవించియు నాకానాకసమయమున అధికముగ వమ

నంబులయ్యేనేని దానినిమరల ఆవుపాలుతో మర్దించి పుటంబువేసి [illegible] నముతో సేవింపవలయు. తామ్రభస్మమును గ్రీష్మ [illegible] తామ్రగుణము.

శ్లో ॥ కుష్ఠప్లీహజ్వరకఫమరుత్ [illegible] శూలోదరకృమివమిపాండు మోహాతిసారాన్ । అగ్నిమాంద్య [illegible] శిరోవ్యాధి మేహాదిహిక్కా-। శుద్ధంశుల్బం హరతి సతతం వహ్ని [illegible] కరోతి ॥

తా ॥ శుద్ధతామ్రభస్మ సేవనచే కుష్ఠువు, ప్లీహము, జ్వరము, కఫము, [illegible] శ్వాసకాసలు, వాపు, తంద్ర, శూల, ఉదరము, కృములు, [illegible] అతిసారము, మూలవ్యాధి, గుల్మము, క్షయము, భ్రమ, శిరోరోగము, [illegible] ములు, ఎక్కిళ్లు ఇవినశించుటయేగాక అగ్నిదీపనము నగాగలుగు.

శ్లో ॥ వహ్నింప్రదీపయతి నాశయతిహకుష్ఠం [illegible] కఫమేహగదంసశోఫమ్ । అన్యాంశ్చదుస్తరగదాంసకిలాం [illegible] తామ్రంప్రయుక్తమచిరాచ్చనిహంతిశీఘ్రమ్ ॥

తా ॥ శుద్ధతామ్రభస్మ సేవనచే కుష్ఠువు, మూలవ్యాధి, పాండువు కఫము, ప్రమేహము, వాపు, మొదలగు అసాధ్యరోగంబు లన్నియు అతిశీఘ్రముగ నశించుటయే గాక అగ్నిదీపనము నగాగలుగు.

అపక్వదోషము.

శ్లో ॥ పాకేనహీన వమనంకరోతివిరేచనం తాప [illegible] ర్ఛామ్ । హంత్యాయురుగ్రైర్భ్రమ మోహపాకేను [illegible] లాపహారి ॥

తా ॥ హీనపాకముగల తామ్రభస్మము, వమనము, విరేచనము, సంతాపము అతిమూర్ఛ, భ్రమ, మోహము పాకము, శుక్రక్షయము, దౌర్బల్యము, [illegible] జేయుటయేగాక, ఆయువును నగాక్షయింపజేయు.

లోహభేదములు.

శ్లో ॥ కాంతంతీక్ష్ణంవాథముండం [illegible] మంతోవదంతి । దివ్యం [illegible] తలోహంభిషగ్భిః ॥

తా॥ లోహము కాంత, తీక్ష్ణ, ముండములన త్రివిధంబులని ఆయుర్వేదవేత్తలువచించెదరు. అవి క్రమంబుగనుండుటంజేసి కాంతలోహమే గ్రాహ్యంబని వైద్యవరులు వచించెదరు.

శ్లో॥ కాంతాభావేతీక్ష్ణలోహంచగ్రాహ్యం కల్లోహంకైసంస్కృ దుత్యంనిధత్తే । ముండంత్యాజ్యంసర్వథానైవగ్రాహ్యం యస్మాత్తస్మిండే భూరిదోషాన్వదంతి ॥

తా॥ కాంతలోహము దొరకకుండిన నెడ తీక్ష్ణలోహమును గ్రహింపందగు అది పాకావస్థచే మృదువుగనుండు ముండలోహము మహాదోషకారి యగుటంజేసి సర్వప్రకారములచే నది అగ్రాహ్యంబుగనుండు.

లోహదోషము.

శ్లో॥ గరళంక్లమవాంతివీర్యహాఇతిదోషాః ప్రవదంతిలోహకే । అథశోధనభావనాన్పుటితాన్ విధినైకేనవదంతిసూరయః ॥

తా॥ లోహమునకు విషము, గ్లాని వాంతి, వీర్యహాని అనుదోషంబులు కలవని ఆయుర్వేదవేత్తలు వక్కాణించెదరు. అవి నివారించుటకై శోధన భావన పుటముల తామ్రమువలెనే జేయందగు.

శ్లో॥ (అన్యచ్చ) కాంతలోహంచతుర్థోక్తంరోమకంభ్రాజకం తథా । చుంబకంద్రావకంచేతిగుణాస్తస్యోత్తరోత్తరమ్ ॥

తా॥ కాంతలోహము రోమక, భ్రాజక చుంబక, ద్రావకములన నాలుగు విధంబులు. అందు క్రమంబుగ నొకదానికన్ననొకటి గుణాధిక్యంబుగలదిగనుండును.

శ్లో॥ ముండాదిసర్వలోహానితామ్రవచ్ఛోధయేత్సుధీః త్రయోదశపలాదూర్ధ్వంనహీనేత్షట్పలాదధః ॥

తా॥ ముండము మొదలగు సర్వలోహములనుతామ్రమువలెనేశుద్ధిచేయవలయు శుద్ధిజేయునెడ లోహమును పదమూడుపలంబులకన్ననధికంబుగను, ఆరుపలంబులకన్న తక్కువగను, నుంచుకొనందగదు.

శ్లో॥ లోహపాకస్త్రిధాప్రోక్తోమృదుమధ్యఖరస్తథా । పంకశుష్కారసౌపూర్వౌవాలుకాసదృశఃఖరః ॥

తా॥ లోహపాకము, మృదు, మధ్య, ఖరంబులన త్రివిధంబులు. అందుకొంచెము తడితో గూడియుండునది మృదుపాకము గలదనియు, శుష్కించియుండునది మధ్యమపాకముగలదనియు, యిసుకవలెనుండునది ఖరపాకముగలదనియు, నెరుంగదగు.

శ్లో॥ లోహపత్రంగంధకైస్తుల్యం హత్వాతప్తం పునఃపునః। క్షిపేత్స్మి న్నాత్రిజేనీకేయాస తస్యావశీర్యతే ॥

తా॥ శుద్ధిచేసిన గంధకమును ఉసరకములోనూరి లోహపత్రములకు పట్టించి అగ్నిలోతప్తముచేసి త్రిఫలాకషాయములో ముంచుచుండవలయు. ఇటులనారేకులుపొడియగువరకు చేయుచుండవలయును.

శ్లో॥ రసహింగుళగంధకైస్సమంతుల్యం తస్యార్ధకందృఢమ్। నిర్గుండీవృక్షమత్స్యాక్షీ గజకర్ణాభిరుపాచితః ॥

తా॥ శుద్ధిచేసినయింగిలీకము, రసగంధకములకు సమంబుగ లోహచూర్ణము కలిపి వావిలి, అద్దసరము, పొన్నగంటి, పినిరసములచే ప్రత్యేకములుగమర్దించి ప్రత్యేకములుగ పుటంబులిడిన లోహముమృతిజెందు.

శ్లో॥ లోహచూర్ణంత్రిఫలాక్వాథేపిండంకృత్వాపునఃపునః। షోడశాంగుళమాత్రేణనిగర్తేగర్భపూరయేత్ ॥

తా॥ లోహచూర్ణమును త్రిఫల కషాయముచే మర్దించిబిళ్ళకట్టియెండించి పిడకలుచేసి గాలితేన్పులుబున పదియారంగుళముల లోతుగల నాకపల్లముత్రవ్వి అందుపుటంబిడవలయు.

శ్లో॥ చతుష్షష్టిపుటైశ్శుద్ధం జాయతేపద్మరాగవత్। నిరుత్థాంబుతరంయోగవాహీనస్సర్వరోగహృత్ ॥

తా॥ పైచెప్పిన ప్రకారము లోహమును అరువదినాలుగు పుటంబులిడినవది పద్మరాగమణితో సమానమైన వర్ణము గలదిగను, మరల జనింపకను, అమృతతుల్యముగను, సర్వకార్యములయందుపయోగింప దగినదిగను, సమస్తరోగముల నశింపజేయునదిగను, నుండును.

లోహపుటదానమంత్రము.

ఓం॥ అమృతోద్భవాయఫట్ ॥

తా॥ ఈమంత్రమును పఠింపుచు పుటంబిడవలయు.

లోహమర్దనమంత్రము.

ఓం॥ అమృతోద్భవాయస్వాహా ॥

తా॥ ఈమంత్రమును పఠింపుచు లోహమునుమర్దించవలయు.

బలిదానమంత్రము.

ఓం॥ నమశ్చండవజ్రాయనమోమహాయక్షసేనాధిపతయేకురు కురుమహావిద్యావిలాయస్వాహా ॥

తా ॥ ఈమంత్రమును పఠింపుచు బలియొసంగవలయు.

భక్షణమంత్రము.

ఓం ॥ అమృతంభక్షయిష్యామిస్వాహా ॥

తా ॥ ఈమంత్రమును పఠింపుచు భక్షింపవలయు.

లోహసేవనయందు వర్జింపదగినపదార్థములు.

శ్లో ॥ కూశ్మాండంతిలతైలంచమాషాన్నంరాజికాంతథా। మద్యమమ్లరసంశాకంలోహసేవీనభక్షయేత్ । నాప్రియాంకదలీకందంకాంజికంకరమర్దకమ్ । కకీరంకారవేల్లంచషట్కకారాణివర్జయేత్ ॥

తా ॥ లోహభస్మమును సేవించునెడ గుమ్మడికాయ, నూనె, మినపఅన్నము ఆవాలు - మద్యము, పులుసు ఆకుకూరలు, అరటికాయ, కంద, తిపికంద, పుల్లనికల్లి, కరమర్దకము, కరీరము, కాకరకాయ, వీనిని భక్షింపదగదు.

లోహగుణము.

శ్లో ॥ లోహంమృతంకజ్జలసన్నిభంతుభుంక్తేసదాయోరసరాజయుక్తమ్ । తస్యైవదేహేనభవంతిరోగామృతోపికామఃపునరేతిధామ ॥

తా ॥ కజ్జలిసదృశమగు లోహభస్మమును శుద్ధిజేసిన పాదరసముతో జేర్చి సేవించిన యేరోగంబును శరీరమున అంటకనుండుటయేగాక కామహీనులకు మిగుల కామవృద్ధిని సాగగలుగంజేయు.

శ్లో ॥ లోహంజంతువికారపాండుపవనక్షీణత్వపిత్తామయస్థౌల్యార్శోగ్రహణీజ్వరార్తికఫజిచ్ఛోఫప్రమేహప్రణుత్ । గుల్మప్లీహవిషాపహంబలకరంకాంతాజనానందకం సౌఖ్యాలంబిరసాయనంస్మృతిహరం దృష్టేశ్చకాంతిప్రదమ్। ఆమవాతగదేషుశోఫనంపాండుమేహగదనాశనే గజః । దుష్టకుష్ఠవలిపాసవాతజిత్స్వేదజరామృతివలీపినాశనః ॥

తా ॥ లోహభస్మముజంతువికారము, సర్పదంష్ట్రవిషము, పాండువు, వాతక్షీణత్వము, పిత్తరోగము, శరీరస్థౌల్యము, మూలవ్యాధి, గ్రహణి, జ్వరము కఫము, శోఫ, ప్రమేహము, గుల్మము, ప్లీహము, విషము, ముదిమి, నేత్రరోగము, ఆమవాతము, మహాకుష్ఠువులు, శ్వేతకుష్ఠువులు, రక్తవికారము, మృత్యువు, వలీపలితములు మొదలగురోగంబుల హరింపజేసి కడుబలంబును, అనేకస్త్రీలతో రమించుటకు తగిన శక్తిని గలుగంజేయు.

శ్లో ॥ సశోఫపాండుక్షయకాసబలామయప్రమేహాసవీరహాలీమ

క్వా । త న్మే- [illegible] సి పిత్తలవ హ్యోష్ణవ తాన రేణ ॥

తా । [illegible] కామిల, ప్రమేహ

ము, హలీమకము, [illegible] రోగ [illegible] హరింపఁజేయు.

శ్లో ॥ అఁదము [illegible] తామదనస్యాశ

[illegible] నైవ [illegible] । పాం

[illegible] సంనాశయతి

దుంఖండయ [illegible] సమీ [illegible]

భ్రమం [illegible] లపినసమీశ్వా

స్వప్రమేహ [illegible] పరంపరం మారితమ్॥

తా । లోహభ [illegible] వృద్ధి, బలము, దీర్ఘాయువు, కామవృద్ధి, వీటిని

గలుగఁజేయు [illegible] చేయు. అందుసంజేసి లోహభస్మ

మునకు సమాన [illegible] సర్వరసంబులకన్నను లోహభ

స్మమే శ్రేష్ఠ [illegible] యు, నాలోహభస్మము [illegible] రో

గము, క్షయము, [illegible] శ్వాస, క్రిమి, [illegible] రోగము, అగ్నిమాంద్యము, [illegible]

స, వాంతి, [illegible] ప్రమేహము, [illegible] సమయఁజేయు.

వంగశోధనము.

శ్లో ॥ [illegible] దుష్టత్వ విబుద్ధి మ

ద్భిః [illegible] యదశు ప్రభరోనా॥

తా ॥ వంగము [illegible] వైద్య వేత్తలు వచించెదరు

అందు మిశ్రవంగము [illegible] యది అగ్రాహ్యముగను, ఖనిజవం

గము నిర్దోషకారి [illegible] గ్రాహ్యముగనుండు.

వంగదోషము.

శ్లో ॥ [illegible] గదోషా స్సూరయ

స్సంపదంతి । [illegible] శుద్ధింకీర్తి యు

ప్యేసుఖాయ ॥

తా ॥ వంగమున [illegible] పము, అన నాలుగు

దోషంబులు [illegible] రోగములు జనించు గాన [illegible]

నివృత్తించి [illegible] నవలోకన జేసియు క్రమముగ [illegible]

జేయందగు.

శ్లో ॥ శుక్లేమాత్రప [illegible] బహూనాంజలేష్మారతోద్యేతవ

ద్రావయేద్బుధః । తతశ్శుల్బము త్వాకదంబస్య నిశేషు క్షాలయేత్తప్తకం సప్తవారకాన్ ॥

తా ॥ వంగమును మూత్రవర్గము, అమ్లవర్గము, పలుద్రవ్యములుకూడిన క్షారజలము, బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు, కదంబవృక్షరసము, వీనిలో ప్రతిదానియందును నేడేడుమార్లు కరిగించిపోసిన నది శుద్ధియగును.

వంగమారణము.

శ్లో॥ త్రపుశుద్ధంసుదృఢంసుపారదేనసుభద్దుగ్ధేనరవేర్దశాంశకేన। దృఢదండేనచదాడిమాంభ్ర వేనఘృష్ఠితంమృత్యున్నయుహైమంక్షర్పకేగ్నా ॥

తా ॥ శుద్ధిజేసినవంగమునకు దశమాంశముగ శుద్ధిజేసిన పాదరసమును జిల్లేడుపాలునునాకమూకుడులోవైచికరిగించిదాడిమకొయ్యచేనొక ఝామువరకుబలముగ మర్దించుచుండిన వంగము భస్మమగును.

శ్లో ॥ సకలమేహసమీరణనాశకృచ్ఛ్రితకఫక్షయపాండువినాశనః । శ్వసనశూలయకృద్వమనార్తిహృత్ప్రదరమేవనిహంతిసువంగకః॥

తా ॥ సువంగభస్మము సకలమేహములను భ్రమ, కఫము, క్షయరోగము, పాండువు, శ్వాస, శూల, యకృత్తు, వమనము, ప్రదరరోగము వీటిని హరింపంజేయు.

శ్లో ॥ ఆయుఃప్రదాతాబలవీర్యకర్తారోగాపహంకామదనస్యకర్తా।వంగేనతుల్యంనచకించిదన్యద్రసాయనంశ్రేష్ఠతరంనరాణామ్॥ బల్యంపాచనదీపనంరుచికరంప్రజ్ఞాకరంశీతలమ్।సౌందర్యైకవివర్ధనంహ్యాతతరంనీరోగవాకారణమ్ । ధాతుస్థైర్యకరంక్షయక్షయకరం సర్వప్రమేహాపహమ్ । వంగంభక్షయతోనరస్యనభవేత్స్వప్నేపిశుక్రక్షయః ॥

తా ॥ వంగభస్మము ఆయుర్వృద్ధి, బలము, వీర్యము, రోగనాశము, కామము వీనిని గలుగంజేయును. అందనంజేసి వంగభస్మమునకు సమానమైన అన్యరసాయనము మరియొద్దియును లేకయుండును. మఱియు, నావంగభస్మము, బలము, అగ్నిదీపనము పాచనము, రుచి, బుద్ధి, శీతలము, సౌందర్యవృద్ధి. వేగము సర్వరోగనాశనము, ధాతుస్థైర్యము, క్షయరోగనాశనము, సర్వప్రమేహనాశనము వీనిని గలుగంజేయుట యేగాక దీనిని సేవించినవారికి స్వప్నంబున సగా శుక్రక్షయము గలుగకయుండు.

పాకదోషము.

శ్లో ॥ పాకేనహీనాఃఖలువంగకోసాకష్టానిగుల్మాని మహాంత్రిరోగాన్।పాండుప్రమేహాపచివాతశోణితంబలాపహారంకురుతేనరాణామ్॥

తా ॥ అపక్వ వంగభస్మము కుష్టువు, గుల్మము మొదలగు మహారోగంబులు, పాండువు, ప్రమేహము, అపచి వాతము, రక్తవికారము కామ క్షయము, వీనినిజనింపంజేయు.

వంగేశ్వరవిధి.

శ్లో ॥ చతుర్విభాగాః ప్రమితవంగకస్యాస్త్యేకో విభాగో మృతపారదస్య । భాగద్వయంత్వైస్మృతతాళకస్య హ్యేకో విభాగో మృతశంఖకస్య । సర్వస్య చూర్ణం సహ కాంజికేన విమర్ద్య మేత్సంపరిపాచయేద్వై । శరావకైర్న్యాసరతస్సువహ్నా వంగేశ్వరస్స్యాద్గజపుటయంత్రే ॥

తా ॥ వంగభస్మము (౪) భాగములు - రసభస్మము ౧ భాగము - తాళకభస్మము (౨) భాగములు - శంఖభస్మము (౧) భాగము - ఇటులవీటిని ఖల్వమునవైచి పుల్లనికలితో జక్కగమర్దించి బిళ్లచేసియెండించి శరావములయందునిచి స్వల్పాగ్నిచే నొకదినము గజపుటంబున పక్వముచేసిన నది పరిశుద్ధమయిన వంగేశ్వర రసంబగు.

వంగేశ్వరగుణము.

శ్లో ॥ భ్రమతమకకఫేనా శ్వాసకాసక్షయేనా విషరుధిరకకీలే వాతపిత్తప్రమేహే । జ్వరగ్రహణిసశూలే కుష్ఠపాండ్వల్పవీర్యే బహుగదవతిశస్తో రస్యవంగేశ్వరోసౌ ॥

తా ॥ శుద్ధవంగేశ్వర రసము భ్రమ, తమకము, కఫము, శ్వాసకాసలు, క్షయరోగము, విషవికారము రక్తవికారజనితపీడ, వాతము, పిత్తము, ప్రమేహము, జ్వరము, సంగ్రహణి, శూల, కుష్ఠువు, పాండువు, క్షీణత్వము, మొదలగుబహురోగముల నశింపజేయుటయందు హితకారిగనుండు.

నాగాశ్రితదోషములు.

శ్లో ॥ భుజంగమే ద్వౌకథితౌ చదోషౌ వాంతిశ్చ తాపోథవిచార్య బుద్ధ్యా । తచ్ఛోధనం సంపరికీర్తయామ్యే యచ్ఛోధనే దోషవివర్జితం స్యాత్ ॥

తా ॥ నాగము వాంతి, తాపదోషద్వయముల నాశ్రయించి యుండునని పెద్దలువచించెదరు. అవినివర్తించుటకైతగిన శుద్ధులవచించెద.

నాగశుద్ధి.

శ్లో ॥ ఫలత్రికకషాయే వా కుమారీరసే వా కరివరసలిలే వా గాలయేత్సప్తవారాన్ । ఖదిరదహనతప్తం లోహపాత్రే స్థితం స్యాత్తదను సపదినాగో జాయతే శుద్ధభావమ్ ॥

తా ॥ నాగమును త్రిఫలకషాయము, ఘృతము, కలబందరసము, కరివరరసము వీనిలో ప్రతిదానియందును నేడేసుమార్లు భావన చేసిన నది శుద్ధియగు - పిదప దానిని లోకయినుపబాణలిలో వైచి అగ్నిలోనునిచి చింత్రకొయ్యచే మర్దింపుచుండిన నాగము శుద్ధియగు.

నాగమారణము.

శ్లో ॥ భుజంగ ఏన హి శుద్ధకుఖర్ప రేద్వ్యగుణ శుద్ధమనశ్శిలయా సహ। సుదృఢకింశుక కాష్ఠసుదర్విణా సపది మృత్యుము పైతి సుఘర్షితమ్ ॥ ఈషచ్ఛిలా నాగలతారసేన సార్ధం విమర్ద్య ప్రపుటే ప్రినశ్చ । ఏవం హి ద్వాత్రింశత్ పుటైశ్చ వేనిరుచ్ఛ్వాంయాతి భుజంగమోపి ॥

తా ॥ శుద్ధిచేసిన మణిశిల (౨) భాగములు-శుద్ధిచేసిన సీసము (౧) భాగము- ఇటులవీటిని మంటిమూకుడులో వైచి దృఢమయిన మోదుగ కాష్ఠము చేసిన గరిటచేనే నిమర్దింపుచుండిన నాగము భస్మంబగు పిదప నాభస్మమునకు గొంచముగ మణిశిలనువైచి తమలపాకుల రసముచే మర్దించి బిళ్లచేసి యెండించి ప్రమిదెలయందునిచి చీలమన్ను చేసి పుటంబిడవలయు ఇటుల (౩౨) పుటంబులిడిన సీసము నిర్దోషముగ సింధూరమగు.

నాగగుణము.

శ్లో ॥ క్షయపవనవికారే గుల్మపాండ్వామయేషు భ్రమకృమి కఫశూలే మేహకాసామయేషు । గ్రహణిగుదగదే వై నష్టహర్షాప్రశస్తస్సుభవిధికృతనాగః కామకార్శ్యం దదాతి ॥

తా ॥ నాగభస్మము క్షయరోగము, వాతవికారము, గుల్మము, పాండువు భ్రమ క్రిమిరోగము, కఫము, శూల, ప్రమేహము, కాస, గ్రహణి, భగందరము, అగ్నిమాంద్యము మొదలగు రోగములనశింపంజేయుటయేగాక వీర్యవృద్ధిని సంగాగలుగంజేయు.

శ్లో ॥ నాగోహి నాగశతతుల్యబలం దదాతి వ్యాధింశ్చ నాశయతి జీవితమాతనోతి । వాయుం క్రిమీన పిసిహంతి సతిక్తమేవం వృష్యం చ పిత్తకరమాశు మృతిం నిహంతి ॥

తా ॥ నాగభస్మము నూరుయేనుగులబలమును గలుగంజేయునదిగను, సర్వరోగనుల పోగొట్టునదిగను, ఆయుర్వృద్ధికారిగను, వాత క్రిమి మొదలగు రోగములబోకడుచునదిగను, తిక్తరసముగలదిగను, శీతకారిగను, వీర్యవృద్ధికరముగను, పిత్తకరముగను అకాలమృత్యువును పోకడుచునదిగనునుండును.

అపక్వదోషము.

శ్లో ॥ కుష్ఠాని గుల్మారుచి పాండురోగాన్ క్షయం కఫం రక్తవికార

కృచ్ఛ్రమ్ । జ్వరశ్వాసశూలభగంధరాద్యంనాగంహ్యాపక్వం కురుతేనరాణామ్ ॥

తా॥ అపక్వనాగభస్మము కుష్ఠువు గుల్మము అరుచి పాండురోగము, క్షయరోగము, కఫము, రక్తవికారము, మూత్రకృచ్ఛ్రము, జ్వరము, అశ్మరి, మూలభగంధరము,వీటిని గలుగఁజేయును.

నాగేశ్వరవిధిః.

శ్లో॥ మృతభుజంగమచూర్ణఫలద్వయందరదశుద్ధరసాయసలద్వయమ్ । పలచతుష్టయవిభాగమనశ్శిలాస్వకలచూర్ణసమోమలగంధకః । తదనునింబరసేనవిమర్దనైర్దృఢజపుటేపుటితోదృఢసంపుటే ॥ పనశిలఛియు తేదినమేకతోభుజగభోమమునాగపతిర్భవేత్ ॥

తా॥ సీసభస్మము (౨) పలములు శుద్ధిచేసిన యింగిలీకచూర్ణము (౨) పలములు మణిశిల(౧)పలము ఇటులసీటిని సేకనుజేసి దీనికి సమముగ శుద్ధిచేసిన గంధకము కలిపిచక్కగనిమ్మపండ్లరసముచే మర్దించి బిళ్లచేసి యెండించిక్రమిదెల యందునిడి చీలమన్నుబూసియెరుపిడకలచే నొకదినముగజపుటంబిడినది నాగేశ్వరరసమనంబడును.

నాగేశ్వరగుణము.

శ్లో॥ యోనాగరాజోజనీనిశామే తాంబూలపత్రైస్సహసేవయేద్వై వల్లద్వయంపిప్పలికాయుతంవై స్త్రీణాంసహస్రైర్ననతృప్తిమేతి॥

తా॥ పైచెప్పిననాగేశ్వరరసమును రెండువల్లముల ప్రమాణము (కురుగురివెగింజలయెత్తు) తమలపాకులోనునిడి కొంచముగ పిప్పలిచూర్ణముకలిపి ఉదయకాలంబున సేవించిన సహస్రస్త్రీలతోరతికేళింజేసినను తృప్తికలుగకయుండును.

శ్లో॥ అతిమేహంబుజంసకామలంవాగుణరోగేచ సమీరణభ్రమే వా । శ్వాసనక్షయపాండుమంద వహ్నీన్ భుజగేంద్ర స్సతతం నిహంతి శీఘ్రమ్ ॥

తా॥ మఱియును నాగేశ్వరరసము ప్రమేహము, కామిల, గుణరోగము వాతజనితభ్రమ, ఉన్మాదము, శ్వాస, క్షయము, పాండువు, అగ్నిమాంద్యము మొదలగు రోగముల శీఘ్రముగ నశింపజేయును.

అరశోధనము.

శ్లో॥ అద్యోతయేభుజంగాశేకధితైర్విషజాంపవైః । శోధనంకీర్త్యతేమ్యేషహాంద్యస్యవిధిపూర్వకమ్ ॥

తా ॥ ఇత్తడిని వైద్యశ్రేష్ఠులగువారు యథావిధిగ శుద్ధిచేయతగిన విధానమును వివరించెద.

శ్లో ॥ క్ష్మాలద్ధాంఘ్రిపత్రే తప్తే తప్తైస్తు మూత్రే పశ్చాత్కాంజికేసం షిక్తే తైలే తక్రాత్పశ్చాత్ప్యారపత్రాణి పశ్చాచ్ఛుద్ధాన్యేవం సంభవేయుస్త్రపానీమ్ ॥

తా ॥ ఇత్తడి రేకులను అగ్నిలో పలుమారు తప్తముచేసి ఉలవకట్టు, మజ్జిగ, తైలము, గోమూత్రము, కలి, వీనిలో ప్రతిదానియందును యేడేడుమార్లుముంచిన నది శుద్ధియగు.

ఇత్తడిమారణము.

శ్లో ॥ ఆరస్యపత్రాణి విలేపయేద్ద్వి సూర్యస్యదుగ్ధేనచ గంధకేన ।
సమంగజాహ్వాసుదృఢేష గావేభ్రుటద్వయే చ ప్పిభవేత్సుభస్మ ॥

తా ॥ శుద్ధిచేసిన ఇత్తడి రేకులకు సమముగ శుద్ధిచేసిన గంధకమునుగ్రహించి జిల్లేడుపాలతో నూరి యా రేకులకు లేపనముచేసి యెండనెండించి ప్రమిదెలయందునిచి రెండుగజపుటంబులిడిన ఇత్తడి భస్మంబగు.

ఇత్తడిభస్మగుణము.

శ్లో ॥ సకలవాయురుజం గుదజాంరుజం గ్రహణికాం కఫపాండుభవాంరుజమ్ । శ్వసనకామలశూలభవాంరుజం హరతి భస్మతదారకసంభవమ్ ॥

తా ॥ ఇత్తడిభస్మము సమస్తవాతజనిత రోగంబులు, గుదరోగము, సంగ్రహణి కఫము, పాండువు, శ్వాస, కామిల, శూల వీటిని నశింపంజేయు.

అపక్వదోషము.

శ్లో ॥ వివిధరోగచయంకురుతే భ్రమిం గుదరుజం హ్యతిమేహరుజాంగణమ్ । వివిధతాపకమాతనుతే తనౌ విమృతమారకమాశుహిమృత్యుదమ్ ॥

తా ॥ అశుద్ధమగు ఇత్తడి భస్మము పలువిధరోగసంచయము, భ్రమ, గుదరోగము ప్రమేహము, పలువిధజ్వరములు, మృత్యువు, వీటినిగలుగంజేయు.

సప్తధాతుపరీక్షాక్రమము.

శ్లో ॥ స్వర్ణంకపోతకంఠాభమారమేవం సదా భవేత్ । శుల్బం

మయూరకంఠాభం తారవంగౌ సముజ్జ్వలౌ। కృష్ణసర్పనిభం నాగం తీక్ష్ణకం కజ్జలప్రభమ్ । తదా శుద్ధిం విజానీయాత్ వ్యంగం భ్రాంతివివర్జితమ్ ॥

తా ॥ సువర్ణము ఇత్తడి, వీని భస్మంబులు పావురపిట్ట కంఠముతో తుల్యమగు వర్ణముగలవిగను, తామ్రము నెమలి కంఠముతో తుల్యమగు వర్ణముగలదిగను, రౌప్య వంగభస్మంబులు స్వచ్ఛమయిన కాంతిగలవిగను, నాగము కృష్ణసర్పవర్ణతుల్యముగను లోహభస్మము కజ్జలితో తుల్యముగను, నుండవలయు మఱియు నిసప్తధాతు భస్మంబులు వాంతి భ్రాంతి దోషరహితంబులుగ నుండెనేని యవిక్రమంబుగ శుద్ధిచేయబడినవని నెఱుంగందగు.

శ్లో ॥ ఏతత్సర్వం యదా నస్యాత్పుటాన స్యాన్సమాచరేత్ । సేవనస్యప్రమాణంచ కథయిష్యేపి తేషిణః ॥

తా ॥ సువర్ణాదిభస్మములకు పైచెప్పిన కపోతకంఠాది వర్ణంబులు గలుగువఱకు పుటంబులు వేయుచుండవలయు - ఆసప్తధాతు భస్మసేవన ప్రమాణంబుల ఉత్తరత్ర వచించెద.

ఔషధముల చేయుటకు ప్రశస్తస్థానంబులు.

శ్లో ॥ ఊర్ధ్వమాచ్ఛాదితే దేశే వస్త్రాద్రిప్రావృతే తథా। గృహే వా నిర్జనే పూతే భేషజం కారయేద్బుధః ॥

తా ॥ ఊర్ధ్వభాగమున నాలుగుపార్శ్వములయందు వస్త్రాదులచే కప్పబడియుండెడి ప్రదేశంబున నేని పవిత్రగృహంబున నేని, జనసమూహము లేని గృహంబున నేని ఔషధముల చేయవలయు.

శ్లో ॥ ఊర్ధ్వముఖైశ్శిలాభాగైశ్శిలాయాం మర్దనేత్సదా । తదాహి ద్విగుణం వీర్యం స్యాదీశానముఖోయది ॥

తా ॥ ఔషధము నూరేశిలను ఊర్ధ్వముఖంబుగ పట్టుకొని యీశానముఖంబుగ కూర్చుండి ఔషధమును ఖల్వమున మర్దించిన దానికి ద్విగుణవీర్యము గలుగు.

శ్లో ॥ తిత్తిడీ ఖదిరాదీనాం వృక్షేవిము లేతథా । ఉలూఖలే ఖేవయిత్వా గ్రాహ్యం భేషజముత్తమమ్ ॥

తా ॥ చింత, చంద్ర మొదలగు వానిచే దృఢమయి నిర్మలమగు రోలునుఉత్తమ ఔషధముల దంచునిమిత్తము వైద్యుడు నిర్మింపవలయు.

ఔషధములస్పృశింపటకనర్హులు.

శ్లో॥ రజస్వలానపణ్యావాపాషండీయదివాస్పృశేత్ । ఆమయావీక్షిభైషజ్యంనిర్వీర్యంజాయతేతదా ॥

తా॥ రజస్వలలు వంధ్యాస్త్రీలు, పాషండులు, రోగులు, వీరలు ఔషధము నుస్పృశింపకూడదు స్పృశించిన ఔషధము నిర్వీర్యంబగు.

ఔషధములు చేయతగనిస్థలములు.

శ్లో॥ నకార్యమౌషధంశూన్యేనౌకాయాంహట్టమండలే । పథితరుతలేవాపిశూన్యేశూన్యఫలంభవేత్ ।

తా॥ శూన్యస్థలము, ఓడ, బాజారు, మార్గము, వృక్షమునకు క్రిందిప్రదేశము వీనియందుఔషధములుజేసిన నవి నిర్వీర్యంబులగు.

ఔషధపాత్ర.

శ్లో॥ ఔషధంహేమరజతమృద్భాజన పరిస్థితమ్। పిబేత్సంచింత్యవిష్ణుంచపీత్వాపాత్రమధోముఖమ్।నిక్షిప్యతస్యసలిలంతాంబూలాద్యుపకల్పయేత్ । మాత్రయాహీనయాద్రవ్యోవికారంననివర్తయేత్ ॥

తా॥ సువర్ణము, రజతము, మృత్తిక, వీనిలో దేనిచేనైన జేయంబడినపాత్రయందు ఔషధమునునిచివిష్ణుధ్యానము జేసి, పానంబొనర్చియాపాత్రయందు శిష్టమగు కషాయాదులు భూమియందు పడునటులనాపాత్రను అధోముఖంబుగ నుంచవలయు- పిదప తాంబూలాదుల భక్షింపవలయు-ఔషధము హీనప్రమాణముగ సేవించిననది రోగమును నివర్తింపజేయకుండు.

శ్లో॥ ద్రవ్యాణామతిబాహుల్యాద్వ్యాపత్సంజాయతేభృశమ్। మాత్రాయామాశువపుషంస్థానమగ్నింబలంవయః । వ్యాధింద్రవ్యంచకాలంచవీక్ష్యమాత్రాంప్రకల్పయేత్ ॥

తా॥ ఔషధద్రవ్యబాహుళ్యముచే రోగికి వికారముగలుగు - అందునంజేసి శరీరము, స్థానము అగ్ని, శక్తి, వయస్సు, వ్యాధి, ద్రవ్యము, కాలము మొదలగువానిని వయిద్యుడెరింగి ప్రమాణానుగుణ్యముగ నౌషధమును బ్రయోగింపవలయు.

శ్లో॥ ఉత్తమస్యపలంమాత్రాత్రిభిశ్చాక్షైశ్చమధ్యమే । జఘన్యస్యపలార్ధేనస్నేహక్వాథౌషధేషుచ । సార్ధపలంపలంపార్ధంపిదధ్యాద్దుగ్ధఖండయోః ॥

తా॥ స్నేహము, కషాయము, ఇట్టి యౌషధములయందుడుత్తమయౌషధము సుపలప్రమాణంబును, మధ్యమ యౌషధమును మూడుతులముల ప్రమాణంబును, నిషిద్ధౌషధమును అర్ధపలప్రమాణంబును, ఒసంగవలయును- గుడమునందు మనౌషధమును ప్రయోగించునెడల ఒకటిన్నర పలప్రమాణంబును, కల్కంబయందు ఒసంగునెడల అర్ధపలప్రమాణంబును, నివ్వవలయును.

శ్లో॥ శ్రేష్ఠమధ్యమహీనేషు మాత్రేయం మునిభిః కృతా । అత్ర స్యాత్ సౌశ్రుతం పంచరక్తిమాసాధకం పలమ్ । మోదకం వటకం లేహం కర్షమాత్రం ప్రయోజయేత్ । కర్షద్వయం పలం వాపి దేయం కోష్ఠాద్యపేక్షయా ॥

తా॥ మునులు శ్రేష్ఠ, మధ్యమ, హీన అవుషధములయందు ప్రమాణంబులు త్రివిధంబులని వచించెదరు. అందు సుశ్రుతములో మోదకము, వటకము, లేహము, వీనివిషయమయి చెప్పంబడియుండెడు పంచరక్తిమాత్రా ప్రమాణము శ్రేష్ఠంబు, మధ్యమమాత్రా ప్రమాణము ఒకపలము - హీనప్రమాణము ఒకకర్షము - కోష్ఠాదిరోగంబులను రెండుకర్షంబులుతేని, లేక ఒకపల ప్రమాణంబేని, యొసంగవలయు.

శ్లో॥ శ్రేష్ఠమధ్యమహీనేషు ద్వాదశాష్టచతుష్టయైః । మాషైర్గ్గులమాత్రేయం కోష్ఠం వీక్ష్య విభావయేత్ ॥

తా॥ శ్రేష్ఠమధ్యమ హీనప్రమాణంబుల కోష్ఠాదిరోగబలంబు నెఱింగి ౧౨, ౮, ౪ మాషముల ప్రమాణముగ సమస్తగుగ్గులసంబంధమగు ఔషధముల కల్పన జేయవలయు.

శ్లో॥ గుంజామాత్రరసం దేవి హేమభస్మం చ దాపయేత్ । తారం ద్విగుంజకం ప్రోక్తం రవిజీర్ణం త్రిగుంజకమ్ ॥

తా॥ సువర్ణభస్మము, పాదరసము వీనిని గుంజాప్రమాణంబును, రజితభస్మమును ద్విగుంజాప్రమాణంబును, తామ్రభస్మమును త్రిగుంజాప్రమాణంబును, ఒసంగవలయును.

శ్లో॥ తీక్ష్ణాభ్రనాగవంగానాం కర్పూరస్య శిలాజతోః । షడ్గుంజా ప్రమితా మాత్రా నానోపరసమాసకమ్ ॥

తా॥ లోహము, అభ్రకము, సీసము, వంగము, కర్పూరము, శిలాజిత్తు, వీనిని ఆరుగు గింజల ప్రమాణంబు నొసంగవలయు - మఱియు పలువిధములగు ఉపధాతుభస్మంబుల నొక్క ప్రమాణంబున నొసంగవలెను.

శ్లో ॥ యవమాత్రం విషం దేవి గుంజామాత్రంచ కస్తికే। వజ్రంయవద్వయమితం తారకంయవసప్తకమ్ ॥

తా ॥ విషమును యవప్రమాణంబును, కస్తూరికి గుంజామాత్రంబును వజ్రభస్మమును (౨) యవల ప్రమాణంబును, రజతభస్మమును (౭) యవల ప్రమాణంబును, నివ్వవలయునని ఈశ్వరుడు పార్వతికి చెప్పెను.

శ్లో ॥ తతో బుద్ధ్యాభిషక్ దద్యాత్ సామాన్యాన్మాత్రేతికీర్తితా । కర్షాదౌ పలంయావద్ద్రవ్యే షోడశికం జలమ్ । తదూర్ధ్వం కుడవం యావత్తోయమష్టగుణం భవేత్ । చతుర్గుణో మతశ్శ్రేష్ఠః యావత్ప్రస్థాదికం భవేత్ ॥

తా ॥ ఇటుల సామాన్యముగ మాత్రాప్రమాణము చెప్పబడెను. కావున వైద్యుడు దేశకాలాదులను బుద్ధిచేనాలోచించి ఔషధన్యూనాధిక్యప్రమాణంబు నెఱింగి ప్రయోగించవలయు కర్షప్రమాణము మొదలు పలపర్యంతము చెప్పబడియుండెడు శ్లోకమాన సంఖ్యాప్రకారము గ్రహింపబడియుండు స్థలంబున కర్షాది ప్రమాణము మొదలు పదియారింతల యుదకమును ఒసంగవలయు - పలప్రమాణము మొదలు కుడవపర్యంతము చెప్పంబడియుండు శ్లోకమానసంఖ్యాప్రకారము గ్రహింపబడియుండు స్థలంబున నెనిమిదింతల యుదకమును ఒసంగవలయు - కుడవము మొదలు ప్రస్థమువరకు గ్రహింపబడియుండు స్థలంబున నాలుగింతల యుదకమును ఒసంగవలయు.

శ్లో ॥ కాలదోషవయోశక్త్యగ్నరాణాంమందవీర్యతామ్ । అనిర్దిష్టప్రమాణానాంప్రమాణమిదమీరితమ్ ॥

తా ॥ కాలము, దోషము, వయస్సు, శక్తి, అల్పవీర్యము, మొదలగువానిని నెఱింగి వైద్యుడు మాత్రా ప్రమాణముల గల్పింపవలయు. ఏయౌషధమునందు ప్రమాణము చెప్పబడకుండెనో ఆ స్థలంబున యీ ప్రమాణంబులనే సామాన్యముగ గ్రహింపవలయు.

సప్తధాతు సేవనమాత్రా ప్రమాణము.

శ్లో ॥ వల్లార్ధంకనకంచ కాంచనమితం రూప్యంచ శుల్బంతథా । తీక్ష్ణంవంగభుజంగ రనిచ మోవల్లార్ధవల్లోన్మితాః । తత్తుల్యాం శుభపిప్పలీని గదితాక్షౌద్రంచ ప్లోన్మితమ్ । సేవ్యంసంప్రతిహాయగ్రీష్మశరదౌ తామ్రంను సేవ్యంనతైః ॥

తా ॥ సువర్ణ, రౌప్య, తామ్ర, భస్మంబుల ఒకటిన్నర గురిగింజ ప్రమాణంబును లోహ, వంగ, సీస, ఇత్తడి, భస్మంబుల తొమ్మిదిగురిగింజల ప్రమాణంబును, సేవిం

పవలయు. సువర్ణాది భస్మంబుల సేవించునెడవారి సమంబుగ శుద్ధిచేసిన పిప్పలిచూర్ణంబును, రెండుతులములతోనెనుకలిపి సేవింపవలయు - తామ్రభస్మమును గ్రీష్మ, శరదృతువులయందుతప్ప యితరకాలమ్ను ఋతువులయందును సేవింపవచ్చును.

ఇత్యనుపానమంజర్యాం సప్తధాతూనాంశోధనమారణంనామ పంచమస్సముద్దేశః.

శ్లో॥ తాళేనవంగం గంధకేన తీక్ష్ణంనాగేన హేమం శిలయాచనాగమ్ । శుల్బంతథాగంధవరేణ నిత్యం ఇతి రంచమాక్షీకవరేణ హన్యాత్ ॥

తా॥ తాళకముచే వంగమును, ఇంగిలీకముచే లోహంబును, సీసముచే సువర్ణంబును, మణిశిలచే సీసంబును, శుద్ధగంధకముచే తామ్రంబును, మాక్షికముచే రౌప్యంబును, మృతిజెందు.

ఉపధాతువులసంఖ్య.

శ్లో॥ నీలాంజనం మాక్షికతుత్థ తాలం శిలాభ్రకోనాగరసకంచ సప్త । వదంతినిత్యంకిలచోపధాతూన్ తచ్ఛోధనం సంపరికీర్తయిష్యే ॥

తా॥ * నీలాంజనము, మాక్షికము, మైలుతుత్తము, తాళకము, మణిశిల, అభ్రకము, రసకము, అనువానిని సప్తోపధాతువులని మునులువచించెదరు. కావున వానిశోధనమారణంబుల వచించెద.

నీలాంజనశుద్ధి.

శ్లో॥ నీలాంజనం గాఢతరం విచూర్ణ్యజంబీరతోయేనవిభావయేత్తత్ । తీవ్రాతపేహ్యేకదినంసుశుద్ధంభవేత్సుకార్యేష్వథయోజనీయమ్ ॥

తా॥ నీలాంజనమును కడుసూక్ష్మముగ చూర్ణముచేసి దానిని నిమ్మపండ్లరసముతో భావనచేసి మంచియెండలో నొకదినము నెండించిన నది శుద్ధియగు అట్టినీలాంజనమును సర్వకార్యములయందుపయోగింపనగును.

హేమమాక్షికశుద్ధి.

శ్లో॥ త్రయోపిభాగాశ్శుభమాక్షికస్యాప్యేకోపిభాగశ్శుభసైంధవస్య । తన్మాతులుంగస్వరసస్యభాగోజంబీరజంబీర రసస్యభావః ।

* సురమటాయి.

సుఖార్ద్ర రేలోహజదర్విణాగ్నా సంచాలయేద్ద్వ్యద్యపత్రిశ్చమందమ్ । తత్త ర్ద్ర రేక్తత్రిగుణాయదా స్యాత్తదా సుశుద్ధాఖ్యబలే నమమాక్షీ ॥

తా ॥ స్వర్ణమాక్షిక సువర్ణమాక్షికము (౩) భాగములు-సైంధవలవణము (౧) భాగము-రెంటిని పిండిగా గ్రహించి మాదీఫలరసమున మర్దించి భావనచేసి పిదపదానిని నేరేడుపండ్లరసము, మామిడిరసము, నిమ్మపండ్లరసము, వీనిచే భావనచేసి దృఢమయినమూకుడులోనుంచి అగ్నిపొందినది యైనపగిలెటితో మెల్లమెల్లగ వేయించుచుండిన మూకుడే యెఱ్ఱగనయ్యెడినో యప్పుడది నిశ్చయముగ శుద్ధియయినదని తెలియవలెను.

సువర్ణమాక్షికమారణము.

శ్లో ॥ హేమమాక్షికవిచూర్ణకం న్యసేత్ ఖర్పరే బహుళనింబజైర్దళైః । చాలయేత్తదను లోహదర్వికా ఖర్పరే తచ్ఛయామకద్వయమ్ ।సంస్మృతాయదిచరక్తతాం భవేత్పిప్పలీమధుయుతా త్రిపల్లకా । సేవతాం బహుళపాండుకామలా వాతపిత్తకహలీమకం జయేత్ ॥

తా ॥ శుద్ధిచేసిన సువర్ణమాక్షికములో తెల్లమిరియాల రసమును, నిమ్మపండ్ల రసమును, [illegible] పై మర్దించి రెండునెండించి యొకమూకుడులోనుంచి అగ్నియందిడి యినుపగరిటెతో రెండుయామములు మర్దింపుచుండిన నది సుందరమగు రక్తవర్ణముగలదై భస్మమగును. ఆభస్మములో మూడు గురిగింజల యెత్తు గ్రహించి యందు సమముగ పిప్పలిచూర్ణము, తేనెకలిపి సేవించిన ప్రబలమయిన పాండువు, కామిల వాత పిత్తహలీమకములు, ఇవి నశించును.

సువర్ణమాక్షికగుణము.

శ్లో॥ వివిధపాండుగదాక్షిభ్రమకం క్షయం శ్వసనకం చ జయేత్ స్వర్ణమాక్షికమ్ ।

తా ॥ సువర్ణమాక్షికభస్మము బహువిధపాండురోగములు, భ్రమ, క్షయరోగము శ్వాస వీనిని పోకడుచు.

తారమాక్షికశోధనము.

శ్లో ॥ కర్కోటికాఫలకమేషశృంగీరసైర్జంబీరజైర్ద్రవైకైః । సంభావయేదాతపకే సుశోభ్రే తదా సుశుద్ధం ఖలు తారమాక్షికమ్ ॥

తా ॥ తారమాక్షికమును బోడుకాకరరసము, గొఱ్ఱెచిక్కుడురసము, నిమ్మపండ్లరసము వీనితో భావనచేసి యొకదినము [illegible] నది శుద్ధమగును.

తుత్థకశుద్ధి.

శ్లో॥ కపోతమార్జారపురీషసార్ధంవిమర్దయేత్తుత్థకమేవగాఢమ్।దశాంశకంటంకణమేవదత్వా సంవాచయేత్తన్మధునాచదగ్ధ్వా। పుటంవిధేయస్త్వహిరణ్యరేతాః పుటేపుటేతుత్థకమేవశుద్ధమ్॥

తా॥ మైలుతుత్తమును పావురపిట్టరెట్ట, మార్జారవిష్ఠము, వీనిచేబాగుగమర్దించి యందు దశాంశముశుద్ధిజేసిన వెలిగారముపైచి మర్దించివిళ్ళచేసి యెండనెండించి ప్రమిదెలయందునిచి చీలజేసి పుటకాలముపచనముజేసి యందుండితీసి దానిని స్వాంగశీతలమున పెరుగుతో మర్దించిపైప్రకారము పుటంబిడిమరలనందుండి దానినిస్వాంగశీతలమునతీసి తేనెతో మర్దించి పుటకాలము పుటంపెడిన నది శుద్ధియగు.

హరితాళకశుద్ధి

శ్లో॥ దోలాయంత్రేకాంజికేశుద్ధతైలే కూష్మాండాఖ్యైస్త్రైఫలాయాఃకషాయే। యామంయామంపాచయేత్తాలచూర్ణం పశ్చాచ్ఛుద్ధం కార్యకేయోజనీయమ్॥

తా॥ హరితాళకచూర్ణమును డోలాయంత్రములోనునిచి కలి, తైలము, గుమ్మడురసము త్రిఫల కషాయము, వీనిచే ప్రత్యేక ప్రత్యేకముగ నొకయామ [illegible] నదిశుద్ధియగు. ఇట్టిదానిని సర్వకార్యములయందుపయోగింపనగు.

హరితాళకమారణము.

శ్లో॥ సూక్ష్మంవిచూర్ణ్యశుచితాలకస్యసంభావయేద్వింశతివాసరైశ్చ। అశ్వత్థతోయేశుచిఖల్వమధ్యేఘృష్ట్వావిధేయోదృఢగోలకోపి। అశ్వత్థమూలాత్యర్ధభృతేచభాండేన్యసేత్తతోగోలకమేవమందమ్। సంప్రార్యభూత్యాథశరావకేణనిరుధ్యముంచేచ్చగజాహ్వయంత్రే। సహస్రవన్యోపలసంయుతేతైర్మృతంప్రజే[illegible]చతుష్టయేన। నిర్ధూమమేవంయది తప్తలోహేముంచేత్సశుద్ధింశుభశుక్లవర్ణమ్॥

తా॥ శుద్ధిచేయబడిన హరితాళకచూర్ణమును రావిచెక్కరసమున (౨౦) దినములు భావనచేసి ఖల్వమున మర్దించి బిళ్ళచేసి యెండించి యొకచిన్నకుండలో సగమునకు రావిచెక్కబూడిద [illegible] నుంచి [illegible] భస్మమును బోసి నాకుండపై మూకుడునుంచి [illegible] చేసి యెండించి [illegible]

పిడకలతో గజపుటంబడిన నాలుగు ఝాములలో మృతిజెందు - అందుపొగలేవకుండిన నదిమృతిజెందినదని నెఱింగి దానినిసాంగశీతలమునవేసి యినుపపాత్రను తప్తముచేసి యందాశుక్లవర్ణహరితాళక భస్మమునువైచిన నది పరిశుద్ధంబగు.

హరితాళగుణము.

శ్లో ॥ అశీతివాతాన్కఫపిత్తరోగాన్కుష్ఠంచమేహంచగుదామయంచ । నిహంతివల్లార్ధమితంచ తాళంషడ్వల్లఖండేనసమంచభుక్తమ్ ॥

తా ॥ వల్లార్ధప్రమాణశుద్ధహరితాళక భస్మమును ఆరువల్లములకలకండలోకలిపి సేవించిన ఎనుబదివాతములు, కఫపిత్తరోగములు, కుష్ఠువు, ప్రమేహము, మూలవ్యాధి, మొదలగు సమస్తరోగములు నశించు.

అపక్వహరితాళదోషము.

శ్లో ॥ అశుద్ధతాళంఖలుపీతవర్ణంసధూమకంవాతచయంచపిత్తమ్ । పంగుత్వకుష్ఠేతనుతేనరాణాందేహస్యనాశంప్రకరోతిసద్యః ॥

తా ॥ అశుద్ధ హరితాళకము వాతసంచయము, పిత్తము, పంగుత్వము, కుష్ఠువు, వీనినిగలుగంజేయుటయేగాక శరీరమునకు పీతధూమ్రవర్ణములను, శీఘ్రముగ నాశనంబును గలుగంజేయు.

మణిశిలశుద్ధి.

శ్లో ॥ అజాయాశ్చమూత్రేవరాసాచయేద్వైమణేస్త్ర్యహం దోలకాయంత్రవర్యే। తదాపాచయేత్తప్తపాత్రేతునైకంసుశుద్ధాశుభేసర్వకార్యేప్రయోజ్యా ॥

తా ॥ మణిశిలను దోలాయంత్రమున నునిచి అందు మేకమూత్రముబోసిమూడు దినములు వండి పిదప దానిని లోహపాత్రలోనునిచి క్షణకాలమువరకువేయించిన నది శుద్ధియగు. ఇట్టిమణిశిలను సర్వకార్యములయందుపయోగింపనగు.

రసక (కపరి) శుద్ధి.

శ్లో ॥ పుంసశ్చమూత్రేరసకస్యచూర్ణంగోమూత్రకే సప్తపచేద్దినాని। సందోలకాయంత్రవరేసుశుద్ధంసంయోజనీయంసకలేతుకార్యే ॥

తా ॥ రసమును చూర్ణముజేసి డోలాయంత్రమునయునిచి అందునరమూత్రము, గోమూత్రముబోసి యేడుదినంబులు వండిన నది శుద్ధియగు - ఇట్టిదానిని సర్వకార్యములయం దుపయోగింపనగు.

అభ్రకసంఖ్య.

శ్లో ॥ అభ్రంసంకథితంచతుర్విధమథోశ్వేతంచకృష్ణంతథా।పీతం ధూమ్రమథోవిమృశ్యసుధియాశ్వేతంచవిప్రాభిధమ్ । కృష్ణంక్షత్రియమేవ పీతగగనంవైశ్యంచధూమ్రంతథా । శూద్రంసంగదితంభిషగ్వరగణైర్గ్రాంధార్ణవజ్ఞైర్బుధైః ॥

తా ॥ అభ్రకము శుక్ల, కృష్ణ, పీత, ధూమ్రములన నాలుగు విధములు-అందు శ్వేతవర్ణముగలది బ్రాహ్మణజాతియనియు, కృష్ణవర్ణముగలది క్షత్రియజాతియనియు, పీతవర్ణముగలది వైశ్యజాతియనియు, ధూమ్రవర్ణముగలది శూద్రజాతియనియు, బుద్ధిమంతులగు వైద్యశ్రేష్ఠులు వచించెదరు.

శ్లో ॥ శ్వేతాభ్రకేరూప్యమథోవదంతికృష్ణాభ్రకేజాంబునదంసువైద్యాః । విచిత్రవర్ణత్వమథోపిపీతేనిరర్థకంధూమ్రసమానకాభ్రమ్ ॥

తా ॥ శ్వేతాభ్రకము రౌప్యగుణతుల్యముగను, కృష్ణాభ్రకము, సువర్ణగుణతుల్యముగను, పీతాభ్రకము అనేకగుణతుల్యముగను ధూమ్రవర్ణాభ్రకము గుణవిహీనముగను, నుండునని వైద్యవరులు వచించెదరు.

అభ్రకదోషము.

శ్లో ॥ గగనేగరలాదిదోషకంభిషజస్సంప్రవదంతిమానినకి। అథతేస్యవిశుద్ధిమారణేకథయిష్యేవిధినైకవర్త్మనా ॥

తా ॥ అభ్రకమున విశేషదోషముగలదని వైద్యవరులు వచించెదరు-అదినివర్తించుటకై తగినశుద్ధిని, ఒక విధముగ మారణమును వచించెద.

అభ్రకమారణము.

శ్లో ॥ఉలూఖలేఖండితమభ్రకృష్ణంక్షిపేత్తథాకాంజికఏవవైద్యః పిష్ట్వాశిలాయాంచపునఃపునశ్చన్యసేత్సుసత్యంకిలసప్తవారమ్ ॥ పశ్చాద్భాండముఖేనిబధ్యరుచిరంవస్త్రంజలైఃపూరయేత్ । తద్వ్రీహిత్వచ

యాసమం దృఢతరం సంమర్దయేద్ధస్తకైః । యద్ఘృష్టాద్యదధః పతేచ్ఛుభతరం జాతంచ ధాన్యాభ్రకమ్ । పశ్చాచ్ఛుద్ధశిలాతలే దృఢతరం సంమర్దనీయం తదా । వజ్ర్యాకోరద్భవదుగ్ధఫేనుసలిలైర్బ్రాహ్మీహిమాకృదంతీబలా । వాసా చిత్రకశాల్మలీబలవరాకూష్మాండికా దాడిమీ। జాతీగోక్షురశంఖపుష్పలతికా మోదామృతాబర్బరీ। ద్రాక్షామూలకరాక్షసీతులసికాముండీవిశాలామదా । గోజిహ్వాసలిలైర్విదారిలతికాభృంగ్యగ్రగంధాజల । శతపుష్పాతపనోద్భవైస్స్వరసకైస్సంవేష్టయేద్వైద్యరాట్ । రాత్రౌ సంపరిపాచయేద్గజపుటైస్సప్తైవవారాన్ పృథక్ । న్యగ్రోధస్యజటారసస్యసతతం కేశేశతోయస్యచ । భావాశ్చైవపుటాశ్చవింశతిమితాః ఘృష్ట్వాకపిత్థస్యవై । చించిణ్యాః ఫలకోద్భవైశ్చ స్వసలిలైశ్శ్రీమత్పుటే తాన్యత్రైః ।పశ్చాన్నింబరసస్య ఫేనుపయసస్సంమిశ్రగౌడస్యచ । దధ్నః ఖండఘృతస్యరమ్యామధునోవారాశ్చపంచాదశ । పశ్చాచ్చంద్రికయాభివర్జితమథాభ్రం వై సుశుద్ధంభవేత్ ।రక్తంరమ్యతరంసుసేవ్యమవనీశానాంగణైస్సర్వదా॥

తా ॥ కృష్ణాభ్రకమును రోటిలోవైచి మెత్తగదంచి పుల్లనికలిలో నానవేసియుండి ప్రాతఃకాలంబున గ్రహించి ఖల్వంబుననునిచి మెత్తగనూరి మరల కలిలో నానవేయవలయు. ఇటులనేడుమార్లుచేసి పిదప నొకకుండలో నుదకమువైచి దానిపైబట్టకట్టి యాబట్టపై అభ్రకపుముద్దను తగుమాత్రపు వరిపొట్టునునిచి హస్తముచే మర్దింపుచుండిన అభ్రకము కుండలో స్రవించు. పిదపనాకుండలోని పైనీళ్ళనువంచివేసి అడుగుననిలచియుండెడి అభ్రకమును గ్రహింపవలయు. ఇదియ శుద్ధధాన్యాభ్రకమనంబడు. ఈశుద్ధధాన్యాభ్రకమును ప్రక్షాళనముజేసిన రాతిపై నునిచి దృఢముగ మర్దింపవలయు. పిదప దానిని బొంతజెముడుపాలు, జిల్లేడుపాలు, గోమూత్రము, బ్రహ్మిచెట్టురసము, సంజీవని, మత్తవపులగము, ఆక్షసరము, చిత్రమూలము, బూరుగ, ఉలిమిడి, పిల్లిపీచర, కూశ్మాండము, దానింబ, జాజియాకు, పల్లేరు, శంఖపుష్పి, అజామోదము, తిప్పతీగ, వాయింట, ద్రాక్షు, ముల్లంగి, బలురక్కసి, తులసి, బోడతరము, వెఱ్ఱిపుచ్చ, మదా, ఎద్దునాలుకచెట్టు, నేలగుమ్ముడు, గుంటగలగర, నల్లవస, సోపు, నల్లజీడిగింజలరసము, వీనిరసములచే ప్రత్యేకప్రత్యేకములుగ నేడేడుమార్లుమర్దించి బిళ్లకట్టిసాయంకాలంబున ప్రత్యేకప్రత్యేకములుగ గజపుటంబులిడవలయు పిదప వీనిని మఱ్ఱిఊడలరసము, ములువెలగరసము వీనిలో ప్రతిదానిచే నిరువదిమార్లు భావనచేసియిరువదియిరువదిపుటంబులిడవలయు. మఱియు దీనిని వెలగపట్టరసము, చింతసంపుగుజ్జు

వీనిచేభావనచేసి బాగుగపుటంబెడవలయు. మఱియు నిమ్మపండ్లరసము, గోమూత్రము తెల్లపుపానకము, పెరుగు, ఖండశర్కర నెయ్యి తేనెవీనిలో ప్రతిదానిచే ౧౦౦ భావనలుచేసి పుటంబులిడవలయు-యిటులపుటంబులిడిననది పరిశుద్ధమై తెలుపు వర్ణమునువిడిచి యెఱ్ఱగనగు - ఇట్టిఅభ్రకమును రాజులుసర్వదా సేవింపుచుండవలయు.

అభ్రికగుణము.

శ్లో ॥ శుద్ధాభ్రిందనువల్లకద్వయమితంకృష్ణామధుభ్యాంయుతమ్। మేహశ్వాసవిషంచకుష్ఠమతులంవాతాంశ్చపిత్తాన్కఫాన్ । కాసక్షీణక్షతక్షయగ్రహణికాపాండుభ్రమంకామలమ్।గుల్మాద్యంచయథానుపానవిధినామృత్యుంచజేజీయతే ॥

తా ॥ ఇట్టిశుద్ధాభ్రికమున ఆరుగురిగింజల ప్రమాణము తేనె పిప్పలిచూర్ణము అనుపానముచేసి సేవించిన ప్రమేహము, శ్వాస, విషవికారము, కుష్ఠువు, వాతరోగములు, పిత్తరోగములు కఫరోగములు, కాస, క్షీణత్వము, గాయములు, క్షయము సంగ్రహణి, పాండువు భ్రమ, కామిల, గుల్మము మొదలగురోగంబులను, అకాలమృత్యువును బోకడచు.

శ్లో॥ (అన్యచ్చ) మృతాభ్రికంకామబలప్రదంచవిషంమరుచ్ఛ్వాసభగందరాద్యమ్। మేహాభ్రమంపిత్తకఫంచకాసక్షయం నిహన్త్యేవయథానుపానాత్ ॥

తా ॥ మఱియు మృతాభ్రికము విషవికారము, వాతము, శ్వాస, భగందరము, ప్రమేహము, భ్రమ, పిత్తము, కఫము, కాస, క్షయము, మొదలగురోగముల యథానుపానమువలన బోకడచుటయేగాక వీర్యవృద్ధి బలములనగా గలుగంజేయు.

అపక్వదోషము.

శ్లో ॥ చంద్రికాభియుతమభ్రికంయదా జీవితంఝడితినాశయేత్తదా। వ్యాఘ్రిరోమఇవచోదరస్థితంవాతనాపితను తేగదాన్బహూన్ ॥

తా ॥ అపక్వాభ్రకము జీవితమునుశీఘ్రముగనశింపజేయునదిగను, వ్యాఘ్రిరోమసమానమైనానావుపద్రవకారిగను, శరీరంబున నెలకొని బహురోగకారిగనుండు.

శ్లో ॥ (అన్యచ్చ) స్త్రీకాయద్యైఃపురుషైస్సేకైర్వరపకైర్వరభ్రికస్తథా । యథావ్యాఘ్రిస్యరోమేవపంచత్వముపజాయతే ॥

తా॥ మాత్రాప్రమాణహీనంబును, పుటహీనంబునగు అభ్రకము వ్యాఘ్రరోగ తుల్యంబయి ప్రాణహానిం జేయు.

ముత్తియములశుద్ధి.

శ్లో॥ తురంగికిలాలాన్వితోడోలకైశుభం పాచయేన్మౌక్తికం చూర్ణమేవమ్ । దినైకంవిధేయోపివహ్నిశ్చమందంశుభే కార్యకేయోజనీయంతతశ్చ ॥

తా॥ ముత్తియముల చూర్ణముచేసి పొట్లముగట్టి యొకకుండలో ఆడగుఱ్ఱపు మూత్రమునునించి డోలాయంత్రములో నొకదినము మందాగ్నిచే పక్వముజేసిన నది శుద్ధియగు.

పత్థ్యవిధి.

శ్లో॥ సర్వాన్ ధాతూపధాతూంశ్చయదా సేవతిమానవః। తస్య గోధూమచణకై స్తండులంచఘృతంపయః । శర్కరాభోజనే దేయాత్తైలంస్నానంచవర్జయేత్। అనుపానంసదా దేయంసుపక్వంసువిచారితమ్ ॥

తా॥ సువర్ణాది ధాతువులు ఉపధాతువులు, వీనిని సేవించెడి నరుడు గోధుమలు, సెనగలు, బియ్యము, నెయ్యి, ఆవుపాలు, శర్కర, వీనిని భోజనకాలంబున సేవింపవలయు. తైలము, స్నానము వీనిని వర్జింపవలయు. బాగుగ పక్వముచేయబడిన సువర్ణాదిధాతువులయుక్తానుపానముగను, పరిమాణానుగుణ్యంబుగను, ఇసంగవలయు.

శూలాదిరోగములయందుసువర్ణాద్యనుపానము.

శ్లో॥ శూలేహింగుఘృతాన్వితంమధుయుతాకృష్ణాపురాణజ్వరే వాతేసాజ్యరసోనకైశ్చ్వసనకేక్షౌద్రాన్వితంత్ర్యూషణమ్ । శీతేవ్యాల లతాదలంసమరిచంమేహేవరాస్సోపలాః । దోషాణాంత్రితయేనుపానముచితంసక్షౌద్రమార్ద్రోదకమ్ ॥

తా॥ వేయించిన యింగువ, నెయ్యి, వీటిని శూలరోగంబునను, మధుయుక్త పిప్పలి చూర్ణమును పురాణజ్వరమునందును, నెయ్యి, లశునములు, వీటినివాతరోగమునందును, మధుయుక్తత్ర్యూషణమును శ్వాసరోగమునందును, ఎఱ్ఱచిత్రమూలపాకు, మిరియాలు వీటిని శీతరోగంబునందును, త్రిఫలకషాయము, కలకండ, వీటిని ప్రమేహాం

బునమ్ము, తేనె, అల్లపురసము, వీటిని సన్ని పాతరోగములయందును అనుపానము జేయ వలయు.

శ్లో॥ వనపర్పటకంజ్వరేగ్రహణ్యాంమథితం హేమవిశేష మిషు లాజా । కుటజోత్వక్ఫలౌవృషోష్ణపిత్తేగుడకీ లేష్వనలక్ష్మేకృమిఘ్నః ॥

తా॥ అడవిపర్పాటకమును జ్వరములయందును, సువర్ణభస్మమును చిలికినమ జ్జిగతోడ సంగ్రహణులయందును, వరిపేలాలనువిషవికార వమనములయందును, కొడిశపట్ట, కొడిశవిత్తులు, వీటిని కఫ, పిత్తజనితఅతిసారములయందును, ఆడ్డసరమునుపిత్త గుదకీలము, అనలక్షమము, కృమిరోగము, వీనియందును అనుపానము జేయవలయు.

శ్లో॥ శూలవిస్ఫోటవాతేషువ్రణేషుడంభనక్రియా। రక్తస్రావే చాశ్మరేతథావృకీవిషూచికే॥

తా॥ శూల, విస్ఫోటకము, వాతరోగము, వ్రణము, మొదలగువానియందు డంభన క్రియను, రక్తస్రావము, అశ్మరి, విషూచి, మొదలగురోగములయందు వృకీ క్రియను జేయవలయు.

శ్లో॥ వాతరక్తేబలిందద్యాచ్ఛిరోరోగేషుశంతినా । అశ్మరీచతథాకృచ్ఛ్రేహేమాహారీతకీబలిమ్ ॥

తా॥ వాతరక్తము, శిరోరోగము, వీటియందుశంతినిబలిదానము జేయువలయు అశ్మరీ, మూత్రకృచ్ఛ్రము వీటియందు తెల్లకరక్కాయను బలిదానమొసంగవలయు.

శ్లో॥ అపస్మారేచమూర్ఛాయాంతైలంవాయుసుశీతలమ్।ఊర్ధ్వ వాతేబుద్ధిభ్రంశేదేవపుష్పంవచాసహ ॥

తా॥ అపస్మారము, మూర్ఛ, వీటియందు తైలదానంబును, శీతవాతసేవనను జేయించవలయు. ఊర్ధ్వవాతము, (ఓకర) బుద్ధిభ్రంశము, వీనియందు వస, దేవపు ష్పంబును, బలియొసంగవలయు.

శ్లో॥ ఉదరేశుక్తిప్పలీచక్షుమేచగుడుచీతథా । పాండౌరసాద యఃశ్రేష్ఠాఃప్రదరేచరసాంజనమ్ ॥

తా॥ ఉదరరోగమున పిప్పలిని, క్షయరోగమునతిప్ప తీగెను, పాండురోగము న పాదరసాదులను ప్రదరరోగమునరసాంజనమును, దానమొసంగుటఅత్యంతశ్రేష్ఠము.

శ్లో॥ దద్రుకండూపామకుష్ఠే చౌకం గంధకపారదైః। లేపనాద్ధి భవేచ్ఛాంతిర్యథా నేత్రే రసాంజనః॥

తా॥ దద్రుకుష్ఠము కండూరోగము, పామ, కుష్ఠువు మొదలగురోగంబులయందు పాదరస గంధకముల నేకముచేసి లేపనముచేసిన నవి శమించు. అట్లేయగునని నేత్ర రోగంబుల రసాంజనము(సుర్మారాయిని) అంజనముచేసిన నేత్రరోగము నివృత్తియగు.

శ్లో॥ ఏవమనుపానయోగేన భేషజం కారయేద్బుధః। యథారోగ్యం తథావస్థ్యం దేశకాలవయః పునః॥

తా॥ దేశము, కాలము, అవస్థ, వీనిని విచారించి పూర్వోక్తఅనుపానముల ద్వారా వైద్యుడు ఔషధముల ప్రయోగింపవలయు.

ఇత్యనుపానమంజర్యాం ధాతుబిద్ధాతు మారణాంతఃస్థోప
ధాతూనాం సంఖ్యా శోధనమారణాని ఏవం ధాతూ
పధాతుసేవినః పథ్యాపథ్య ప్రకరణం నామ
సప్తస్సముద్దేశః.

ఔషధమాన ప్రయోజనము.

శ్లో॥ నమానేన వినా యుక్తిర్ద్రవ్యాణాం జాయతే క్వచిత్। అతః ప్రయోగకార్యార్థం మానముచ్యతే మయా॥

తా॥ తూనిక వినా యుక్తిచే యేద్రవ్యమును ఔషధములయందు జేర్చుకొనగూడదు. కావున ఔషధమును గావించునెడ యందుపయోగింపవలసిన ద్రవ్యాదుల తూనికెను, కొలతను, మాగధపరిభాష చేన చియించెద.

శ్లో॥ త్రసరేణుస్తు విజ్ఞేయః ప్రోక్తస్త్రింశద్భిః పరమాణుభిః॥ త్రసరేణుస్తు పర్యాయనామ్నా వంశీ నిగద్యతే॥

తా॥ (30) పరమాణువులొక త్రసరేణువనంబడు. మఱియు నీ త్రసరేణువుకు వంశియను నామాంతరముసగా గలిగియుండు.

పరమాణువు మొదలగునాటి వివరణము.

శ్లో॥ జాలాంతరగతే భానౌ యత్సూక్ష్మం దృశ్యతే రజః। తస్య త్రింశత్తమో భాగః పరమాణుస్స ఉచ్యతే॥

తా॥ సూర్యకిరణములు కిటికి మొదలగువాటిలో ప్రసరించునపుడు అందుగానంబడెడి అణువులో (30) వభాగము పరమాణువనంబడు.

శ్లో॥ జాలాంతరగతైస్సూర్యకరైర్వంశీనిగద్యతే। షడ్వంశీభిర్మరీచిస్స్యాత్తాభిష్షడ్భిస్తు రాజికా। తిసృభీ రాజికాభిశ్చ సర్షపః ప్రోచ్యతే బుధైః॥

తా॥ కిటికి మొదలగువాటియందు ప్రసరించెడి సూర్యకిరణములచేగానంబడెడినలుసువ వంశియనంబడు. అట్టి (౬) వంశీలొక మరీచియనియు(౬) మరీచు లొక రాజకయనియు, (3) రాజికలొక సన్న ఆవగింజ యొత్తనియు బఱంగు.

శ్లో॥ యవోష్టసర్షపైః ప్రోక్తో గుంజాస్యాత్తచ్చతుష్టయమ్। షడ్భిస్తు రక్తికాభిస్స్యాన్మాషకో హేమధాన్యకౌ॥

తా॥ మఱియు (౮) ఆవగింజలొక యవగింజయనియు, (౪) యవగింజలొక గురిగింజయెత్తనియు, (౬) గురిగింజలొక మాషమనియు జెప్పంబడు-మఱియు నీమాషమునకు హేమమనియు, ధాన్యకమనియు, నామాంతరంబులు గలిగియుండు.

శ్లో॥ మాషైశ్చతుర్భిశ్శాణస్స్యాద్ధరణస్సనిగద్యతే। టంకస్స ఏవకథితస్తద్ద్వయం కోలఉచ్యతే। క్షుద్రభోవటకశ్చైవ వంక్షణస్సనిగద్యతే॥

తా॥ మఱియు (౪) మాషములొక శాణమనియు, ధరణమనియు, టంకమనియు, జెప్పంబడు. (౨) శాణములొక కోలమనియు, క్షుద్రభమనియు, వటకమనియు, వంక్షణమనియు బఱంగు.

శ్లో॥ కోలద్వయంచకర్షస్స్యాత్సప్రోక్తః ప్రాణిమానికా। అక్షం పిచుః పాణితలంకించిత్పాణిశ్చ తిందుకమ్। బిడాలపదకంచైవ తథాషోడశికామతా। కరమధ్యోహంసపదంసువర్ణంకబలగ్రహమ్। ఉదుంబరంచపర్యాయైః కర్షఏవనిగద్యతే॥

తా॥ మఱియు (౨) కోలములొక కర్షమనియు, పాణిమానికమనియు, అక్షమనియు, పిచువనియు, పాణితలమనియు, కించిత్పాణియనియు, తిందుకమనియు, బిడాలపదకమనియు, షోడశికయనియు, కరమధ్యమనియు, హంసపదమనియు, సువర్ణమనియు, కబళగ్రహమనియు, ఉదుంబరమనియు, జెప్పంబడు.

శ్లో॥ స్యాత్కర్షాభ్యామర్ధపలంశుక్తిరష్టమికా తథా। శుక్తిభ్యాం చపలం జ్ఞేయం ముష్టిరామ్రంచతుర్థికా। ప్రకుంచష్షోడశీబిల్వం పలమేవా తకీర్త్యతే॥

తా ॥ మఱియు ౨ కర్షములొక అర్ధపలమనియు, శుక్తియనియు, అష్టమిక యనియు, (౨) శుక్తులొకపలమనియుముష్టియనియు, ఆమ్రమనియు, చతుర్థిక మనియు, ప్రకుంచమనియు, షోడశీబిల్వమనియు, జెప్పంబడు.

శ్లో ॥ పలాభ్యాంప్రసృతిర్జ్ఞేయా ప్రసృతశ్చనిగద్యతే। ప్రసృతిభ్యామంజలిస్స్యాత్కుడవోర్ధశరావకః। అష్టమానంచసంజ్ఞేయం కుడవాభ్యాంచమానికా। శరావోష్టపలంతద్వజ్జ్ఞేయమత్రవిచక్షణైః ॥

తా ॥ మఱియు (౨) పలములలొక ప్రసృతియనియు, ప్రసృతయనియు, (౨) ప్రసృతలొకయంజలియనియు, కుడవమనియు, అర్ధశరావకమనియు, అష్టమానమనియు (౨) కుడవము లొక మానికయనియు, శరావమనియు అష్టపలమనియు, బఱంగు.

శ్లో ॥ శరావాభ్యాంభవేత్ప్రస్థశ్చతుఃప్రస్థైస్తథాఢకమ్। భాజనంకాంసపాత్రంచచతుష్షష్టిపలంచతత్ ॥

తా ॥ మఱియు (౨) శరావకములొక ప్రస్థమనియు (౪) ప్రస్థములొకఆఢకమనియు-భాజనమనియు, కాంసపాత్రమనియు, జెప్పంబడు. ఆఢకమన (౬౪) పలములు.

శ్లో ॥ చతుర్భిరాఢకైర్ద్రోణఃకలశోనల్వణోన్మనా। ఉన్మానశ్చఘటోరాశిర్ద్రోణపర్యాయసంజ్ఞకాః ॥

తా ॥ మఱియు (౪) ఆఢకము లొకద్రోణమనియు, కలశమనియు, నల్వణమనియు, ఉన్మనమనియు, ఉన్మానమనియు, ఘటమనియు, రాశియనియు, బఱంగు.

శ్లో ॥ ద్రోణాభ్యాంశూర్పకుంభౌచచతుష్షష్టిశరావకః। శూర్పాభ్యాంచభవేద్ద్రోణీవాహాగోణీచసాస్మృతా ॥

తా ॥ మఱియు (౨) ద్రోణము లొక శూర్పమనియు, కుంభమనియు, (౨) శూర్పములొక ద్రోణియనియు, వాహమనియు, గోణియనియు, చెప్పంబడు - ద్రోణియన (౬౪) శరావములు.

శ్లో ॥ ద్రోణీచతుష్టయంఖారీకథితాసూక్ష్మబుద్ధిభిః। చతుస్సహస్రపలికాషణ్ణవత్యధికాచసా ॥

తా ॥ మఱియు (౪) ద్రోణులొకఖారియని జెప్పంబడు - ఖారియన (౪౦౯౬) పలములు.

శ్లో ॥ పలానాంద్విసహస్రంచభారఏకఃప్రకీర్తితః। తులాపలశతంజ్ఞేయంసర్వత్రైవైషనిశ్చయః ॥